RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 315 పేజీలు : 8 వెల: రూ : 2 శనివారం , 6- ఏప్రిల్ 2024

# బస్సు యాత్ర ముగియగానే మళ్ళీ జనంలో సీఎం జగన్.



వాస్తవ తెలంగాణ న్యూస్: ఏపీలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరో వినూత్న ఎన్నికల ప్రచారానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఇప్పటికే బస్సు యాత్ర పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటన చేస్తున్న ఆయన మేమంతా సిద్ధం బస్సు యాత్ర, బహిరంగ సభలు ముగిసిన వెంటనే జిల్లాల వారీగా ఉన్న నియోజకవర్గాలపై ఫోకస్ పెట్టనున్నారు. ఇప్పటి వరకు రాయలసీమలో దాదాపు సగంపైగా జిల్లాల్లో మేమంతా సిద్ధం యాత్రతో ప్రజలతో మమేకం అయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్ర ముగిసిన వెంటనే మిగతా నియోజకవర్గాల్లో సుడిగాలి పర్యటనలు చేయబోతున్నారు. అందుకోసం ప్రత్యేకంగా కార్యాచరణ సైతం సిద్ధం చేసుకుంటున్నారు. 2019 ఎన్నికలకు ముందు వైఎస్ జగన్ ప్రజా సంకల్ప యాత్ర పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించారు. ఆయా నియోజకవర్గాల్లోని సమస్యలు, ప్రజల ఆకాంక్షలను గుర్తించారు. ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత పెండింగ్లో ఉన్న కొన్ని అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. మేమంతా సిద్ధం యాత్ర జరిగిన నియోజకవర్గాలను మినహాయించి మిగిలిన నియోజకవర్గాల మీదగా త్వరలోనే మరోసారి ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు ఇప్పటికే రూట్ మ్యాప్ సిద్ధం చేస్తున్నారు.ఎన్నికలకు సమయం దగ్గరపడుతుండటంతో మేమంతా సిద్ధం బస్సు యాత్ర ముగిసిన వెంటనే ఈ నియోజకవర్గాల పర్యటనలకు శ్రీకారం చుట్టనున్నారు. ఒక్కో రోజు నాలుగు నుంచి ఆరు నియోజకవర్గాల్లో పర్యటించి సభలో సమావేశాల్లో పాల్గొన బోతున్నారు సీఎం జగన్. అందుకోసం ప్రత్యేకంగా హెలికాప్టర్ను సైతం సిద్ధం చేసుకుంటున్నారు. ఏ ఏ నియోజకవర్గాల్లో పర్యటించాలి.. ఆయా నియోజకవర్గాల్లో ఉన్న సామాజిక, ఆర్థిక స్థితిగతులు ఆధారంగా పర్యటన ఉండేలాగా ప్లాన్ రూపొందిస్తుంది వైఎస్ఆర్సీపీ పార్టీ. వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటించే నియోజకవర్గాల్లో ప్రత్యేకించి ప్రజలతో ముఖాముఖిలో పాల్గొనే లాగా ఏర్పాట్లు చేయనున్నట్లు తెలుస్తోంది. దీంతో పాటు భారీ బహిరంగ సభను సైతం నిర్వహించనున్నట్లు సమాచారం. మేమంతా సిద్ధం యాత్రలో రోజు మార్చి రోజు బహిరంగ సభలు ముఖాముఖి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు వైఎస్ జగన్. ఈ మేమంతా సిద్ధం యాత్ర ముగిసిన వెంటనే మరో 25 రోజులకు పైగా పూర్తిగా ప్రజల్లోనే ఉండనున్నారు వైసీపీ అధినేత. అందుకోసం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి నేరుగా ఆయా నియోజకవర్గాలకు వెళ్లేలా వైయస్ జగన్మోహన్ రెడ్డి కార్యాచరణ సిద్ధం చేసుకుంటున్నారు. ఇప్పటి వరకు చేపట్టిన యాత్రలో ఫీడ్ బ్యాక్ కూడా తెప్పించుకుంటున్నారు. తన పర్యటనకు ముందు.. పర్యటనకు తర్వాత వచ్చిన మార్పులను స్పష్టంగా గమనిస్తున్నారు. ఇలాగే నామినేషన్ వరకు ప్రజల్లో ఏదో ఒక విధంగా మమేకం అయి పార్టీ గెలుపుకు కృషి చేస్తున్నారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్. నియోజకవర్గాల వారీగా పర్యటనలు, సభలు, సమావేశాలు నిర్వహిస్తే క్యాడర్లో మరింత జోష్ నిండి విజయానికి

# అమెరికాలో భూకంపం




## రిక్టర్ స్కేల్పై 4.8 తీవ్రత నమోదు

న్యూయార్క్, ఏప్రిల్ 5: అమెరికాలోని న్యూయార్క్ సిటీ రీజియన్లో శుక్రవారం భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్పై 4.8 తీవ్రతతో ప్రకంపనలు వచ్చాయని అమెరికా జియోలాజికల్ సర్వే (యూఎస్జీఎస్) వెల్లడించింది. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరుగలేదని ప్రాథమికంగా తెలుస్తున్నదని న్యూయార్క్ మేయర్ ప్రతినిధి పేర్కొన్నారు.న్యూయార్క్లో భూకంపాలు సంభవించడం అత్యంత అరుదు. న్యూయార్క్లోని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో గాజా యుద్ధంపై భద్రతా మండలి సమావేశం జరుగుతుండగా, భూకంపం సంభవించడంతో సమావేశాన్ని కాసేపు వాయిదా వేశారు.

# ఉప్పల్ స్టేడియంలో రేవంత్ రెడ్డి సందడి..



వెంకీతో కలిసి మ్యాచ్ చూస్తోన్న సీఎం

వాస్తవ తెలంగాణ న్యూస్: ఉప్పల్ స్టేడియంలో సన్రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ చెన్నై సూపర్ కింగ్స్ మధ్య కీలక మ్యాచ్ జరుగుతోంది. అయితే, ఈ మ్యాచ్కు సెలబ్రెటీల తాకిడి పెరిగింది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఈ మ్యాచ్ చూసేందుకు ఉప్పల్ స్టేడియానికి చేరుకున్నారు. విక్టరీ వెంకటేష్తో కలిసి మ్యాచ్ను చూసి ఎంజాబ్ చేస్తున్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఫొటోలు సందడి చేస్తున్నాయి. కాగా, సీఎం రేవంత్ను చూసిన ప్రేక్షకులు సీఎం, సీఎం అంటూ అరుపులు మొదలుపెట్టారు. సీఎం రేవంత్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి మ్యాచ్ చూసేందుక వచ్చారు. ఈ క్రమంలో మెగాస్టార్ చిరంజీవి, మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి కూడా స్టేడియంలో కనిపించారు.

# ఏపీలో ఎన్నికల కమిషన్ ముమ్మర ఏర్పాట్లు



## ఈసీకి భారీగా ఫిర్యాదులు

వాస్తవ తెలంగాణ న్యూస్: ఆంధ్రప్రదేశ్ లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ఎన్నికల కమిషన్ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రంలో లోక్ సభతో పాటు అసెంబ్లీకి కూడా ఎన్నికలు జరుగుతూ ఉండటంతో పగడ్బందీగా ఎన్నికల నిర్వహణకు సిద్ధమవుతున్నారు. ఎన్నికల కోడ్ అమల్లో వచ్చిన నాటి నుంచి ప్రత్యేక బృందాలతో ఎక్కడ ఎలాంటి గొడవలు గాని, హింసాత్మక ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎక్కడైనా హింసాత్మక ఘటనలు జరిగితే వాటిపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా తక్షణమే చర్యలు చేపడుతున్నారు. ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో జిల్లాల వారీగా కూడా చేస్తున్న ఏర్పాట్లపై ఇప్పటికే క్షేత్రస్థాయి పర్యటన కూడా చేస్తున్నారు. ఎన్నికల్లో శాంతిభద్రత సమస్య తలెత్తకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.సమస్యాత్మక ప్రాంతాల్లో భద్రతపై కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు ఇప్పటికే రాష్ట్ర అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల సరిహద్దుల వద్ద చెక్ పోస్టుల ఏర్పాటుతోపాటు ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్లు ఏర్పాటు చేశారు. అంతఃరాష్ట్ర సరిహద్దుల వద్ద కూడా తనిఖీలు ముమ్మరం చేశారు. సరిహద్దు రాష్ట్రాల పోలీసు ఉన్నతాధికారులతో ఆంధ్రప్రదేశ్ పోలీసు ఉన్నతాధికారులు ఇప్పటికే సమావేశాలు ఏర్పాటు చేశారు. కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత అక్రమంగా తరలిస్తున్న నగదు, మద్యం, డ్రగ్స్, బంగారాన్ని సీజ్ చేస్తున్నారు. ఇక రాష్ట్రంలో వివిధ కారణాల చేత ఆయుధాలు లైసెన్సులు తీసుకున్న వారి వద్ద నుంచి గన్ లు, ఇతర ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 8,681 లైసెన్డ్ ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. మరో 17 ఆయుధాలను స్వాధీనం చేసుకోవాల్సి ఉంది.ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత అంతర్రాష్ట్ర సరిహద్దుల వద్ద 150 చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. రాష్ట్రం లోపల 148 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి తనిఖీలు చేస్తున్నారు. ఈనెల 5వ తేదీ వరకు ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులపై ఉన్న బ్యానర్లు, పోస్టర్లు, వాల్ పెయింటింగులు తొలగించారు. ఎన్నికలకు సంబంధించి జరిగిన హింసలో ఒకరు మరణించగా, 31 మంది గాయపడినట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మీనా వెల్లడించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై 247 ఎఫ్ఐఆర్లు నమోదు చేశారు. సి -విజిల్ యాప్ ద్వారా భారీగా ఫిర్యాదులు వస్తున్నాయి. వచ్చిన ఫిర్యాదులను త్వరితగతన పరిష్కరిస్తూ పెండింగ్ లేకుండా చూస్తున్నారు. ఇప్పటి వరకు సి %--% విజిల్ యాప్ ద్వారా 7838 ఫిర్యాదులు అందాయి. పోలీసుల తనిఖీల్లో అక్రమంగా తరలిస్తున్న రూ. 17 కోట్ల 85 లక్షల నగదు సీట్ చేశారు. 882 లీటర్ల లిక్కర్ స్వాధీనం చేసుకున్నారు. 163 గ్రాముల డ్రగ్స్,1236 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. అక్రమంగా పట్టుబడిన వాటికి సంబంధించి 4337 ఎఫ్ఐఆర్లు నమోదయ్యాయి. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నారు.

# హైలైట్స

## ఎన్నికల్లో సివిల్ సర్వెంట్ల పోటీపై పిల్ విచారణకు సుప్రీంకోర్టు నో



న్యూఢిల్లీ: సివిల్ సర్వెంట్లు తమ పదవులకు రాజీనామా చేసిన తర్వాత కానీ, పదవీ విరమణ పొందిన తర్వాత కానీ నిర్ణీత కాలంపాటు ఎన్నికల్లో పోటీ చేయకుండానిరోధించాలని కోరుతూ దాఖలైన పిటిషన్ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఈ పిటిషన్ను ఉపసంహరించుకునేందుకు పిటిషనర్కు అనుమతి ఇచ్చింది. దీని కోసం సరైన అధికార వ్యవస్థను ఆశ్రయించవచ్చునని తెలిపింది.మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ దాఖలు చేసిన ఈ పిటిషన్లో, సివిల్ సర్వెంట్లు పదవీ విరమణ లేదా రాజీనామా చేసిన వెంటనే ఏదైనా రాజకీయ పార్టీ ఇచ్చే టికెట్పై చట్ట సభలు లేదా శాసనసభ లేదా పార్లమెంటుకు పోటీ చేయడాన్ని నిరోధించే విధంగా ఎన్నికల కమిష-న్కు, కేంద్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

## సెగలు రేపుతున్న సూర్యుడు..



హెచ్చరికలు జారీ చేసిన వాతావరణ శాఖ, ఎల్లో అలర్ట్ జారీ

వాస్తవ తెలంగాణ న్యూస్: ఉష్ణోగ్రతలు 43 డిగ్రీల సెల్సియస్ కు పెరిగిపోవడంతో రాష్ట్రంలో భారీ ఎండలు నమోదై అవకాశం ఉన్నందున ప్రజలను హెచ్చరిస్తూ భారత వాతావరణ శాఖ తెలంగాణలో వడగాల్పులపై ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వడగాల్పుల హెచ్చరికల నేపథ్యంలో మధ్యాహ్నం 12 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఎండలో బయటకు రావొద్దని తెలంగాణ వైద్యారోగ్య శాఖ ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది. ఇక ఆల్కహాల్, టీ, కాఫీ, శీతల పానీయాలు లేదా చక్కెరతో పానీయాలకు దూరంగా ఉండాలని సూచించింది. ఎందుకంటే అవి ఎక్కువ శరీర ద్రవాలను కోల్పోవటానికి దారితీస్తాయి. ఇక కడుపు తిమ్మిరికి కారణమవుతాయి.ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా అన్ని ప్రజారోగ్య కేంద్రాల్లో ప్రత్యేక పడకలు, ఐవీ ఫ్లూయిడ్స్, అవసరమైన మందులు సమకూర్చేందుకు ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసింది. ఏఎన్ ఎంలు, ఆశావర్కర్లు, అంగన్ వాడీ కార్యకర్తలతో ఎలాంటి అత్యవసర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు ప్రత్యేక ఏర్పాటు చేసింది తెలంగాణలోని ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగుళాంబ గద్వాల

## యూపీఐతో త్వరలో మనీ డిపాజిట్..




ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్

వాస్తవ తెలంగాణ న్యూస్:యూపీఐ ఆధారిత ఫోన్పే, గూగుల్పే, భారత్పే తదితర మొబైల్ యాప్స్ ద్వారా క్షణాల్లో బంధువులకు, మిత్రులకు, వ్యాపార లావాదేవీలకు మనీ ట్రాన్స్ఫర్ చేయొచ్చు. అదే యూపీఐ యాప్ ద్వారా బ్యాంకు ఖాతాల్లో నగదు డిపాజిట్ చేసే సౌకర్యం త్వరలో అందుబాటులోకి వస్తుందని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ చెప్పారు. ఇందుకోసం థర్డ్ పార్టీ యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్ (యూపీఐ) అప్లికేషన్లను ప్రీపెయిడ్ పేమెంట్ ఇన్స్ట్రుమెంట్లతో అనుసంధానించాలని నిర్ణయించినట్లు తెలిపారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తొలి ద్వైమాస ద్రవ్యపరపతి సమీక్ష సమావేశం శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ మాట్లాడుతూ బ్యాంకు శాఖలపై క్యాష్ హ్యాండ్లింగ్ లోడ్ తగ్గించడానికి, ఖాతాదారుల సౌకర్యార్థం క్యాష్ డిపాజిట్ మెషిన్ల (సీడీఎం)ను బ్యాంకులు ఏర్పాటు చేస్తాయన్నారు.ఇప్పటి వరకూ డెబిట్ కార్డుల వినియోగంతో మాత్రమే క్యాష్ డిపాజిట్ సౌకర్యం లభిస్తుంది. 'తాజాగా యూపీఐ సేవలకు పాపులారిటీతోపాటు ఆమోదం పెరుగుతుండటంతోపాటు ఏటీఎంల వద్ద 'డెబిట్ కార్డు' లేకుండా యూపీఐ ద్వారా నగదు విత్ డ్రాయల్ చేయొచ్చు. యూపీఐ ద్వారా నగదు డిపాజిట్ ఫెసిలిటీ కల్పించాలని ప్రతిపాదిస్తున్నాం' అని శక్తికాంత దాస్ చెప్పారు. త్వరలో ఈ సేవలు అమల్లోకి వస్తాయన్నారు.

# జన జాతర బహిరంగ సభను విజయవంతం చేయాలి




**-భారీగా జన సమీకరణ చేయాలి**
**-ఉప్పల్, మేడ్చల్ నేతలతో సీఎం రేవంత్ రెడ్డి**

**ఉప్పల్, ఏప్రిల్ 5 ( వాస్తవ తెలంగాణ ):**తుక్కుగూడలో 6న జరగనున్న జరగనున్న జన జాతర బహిరంగ సభకు భారీగా జన సమీకరణ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.సీఎం రేవంత్ రెడ్డిని ఉప్పల్, మేడ్చల్ నియోజకవర్గాల కాంగ్రెస్ నేతలు మందుముల పరమేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ,మలిపెద్ది సుధీర్ రెడ్డి ,శరత్ చంద్ర రెడ్డి కలిసిన సందర్భంగా ఈ విషయాన్ని రేవంత్ రెడ్డి పేర్కొనడం జరిగింది. రాష్ట్రంలో 14 పైగానే పార్లమెంట్ నియోజకవర్గాల లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. అందులో భాగంగానే తుక్కుగూడలో చేపట్టే భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ అగ్రనాయకత్వం హాజరవుతున్న విషయాన్ని గుర్తు చేశారు. సభకు భారీగా జన సమీకరణను చేపట్టి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఉప్పల్ వతంధార్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి



ఉప్పల్, ఏప్రిల్ 5 ( వాస్తవ తెలంగాణ ): స్వాతంత్ర సమరయోధులు, సంఘసంస్కర్త, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతిని పురస్కరించుకొని ఉప్పల్ బస్ స్టాప్ పక్కన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉప్పల్ వతందార్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంటరానితనం వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప నాయకుడు జగ్జీవన్ రామ్..ఆయన చూపిన బాటలో నడవాల్సిన అవ-సరం ఉందని అన్నారు..కేంద్ర కార్మిక మంత్రిగా ఆయన తీసుకొచ్చిన సంస్కరణలు గొప్పవని కొనియాడారు.కుల మత భేదాలు లేకుండా అందరి నీ సమానంగా చూడడమే సర్వమానవ సమానత్వం భారత దేశ గొప్ప సంప్రదాయంగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ఏసూరి యాదగిరి, బాకారం లక్ష్మణ్, మస్క సుధాకర్, ఒక్కాస్ బాల నరసింహ, గుండె రాజు, గుండె సాయిలు, మీసాల జంగయ్య, తోకట నరేష్, ఉప్పల కృష్ణ, ఎర్ర జంగయ్య, ఒక్కస్ నరసింహ. అంబేద్కర్ సంఘం సభ్యులు చిలుగూరి శ్రీకాంత్, గంజాయి నర్సింగ్ రావు తోకట రాజు, ఎల్లం. జై భీమ్ అసోసియేషన్ సభ్యులు ఎర్ర బాల్రాజ్ ఏసురి బాల పోచి ఒక్కాస శ్రీనివాస్ నాగోల్ వీరస్వామి తోందురి బాలకృష్ణ మస్క ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ కు ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి




మౌలాలి, ఏప్రిల్ 5( వాస్తవ తెలంగాణ ): హౌసింగ్ బోర్డ్ లో బాబు జగ్జీవన్ రామ్ 117 జయంతి సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ తో కలిసి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలతో ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ గొప్ప రాజకీయ వేత్తగా సామాజిక సమానత్వం కోసం జీవిత కాలం పోరాడారని కొనియాడారు. అనేక పదవులను చేపట్టి తనదైన ముద్రను వేశారని వెల్లడించారు. ఆయన జీవిత పర్యంతం బడుగు వర్గాల అభ్యున్నతికై కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు స్థానిక సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు

# ప్రజాసేవలో ఉంటున్న రాగిడి లక్ష్మారెడ్డి ని ఎంపీ గా గెలిపించండి
# -రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రాగిడి రజిని




రామంతపూర్, ఏప్రిల్ 5 ( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ నియోజకవర్గం లోని రామంతపూర్ డివిజన్ లోని నెహ్రూ నగర్ పూనమ్ భవన్ ఫంక్షన్ హాల్లో మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రాగిడి రజిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాగిడి రజని మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా ప్రజాసేవలో ఉంటూ ప్రజా ప్రజల మనిషిగా ఉంటున్న తన భర్త రాగిడి లక్ష్మారెడ్డిని మల్కాజ్ గిరి ఎంపిగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ప్రజలకు అందుబాటులో ఉండే ఎంపీ అభ్యర్థిని ఎన్నుకోవాలని సూచించారు. అంతకుముందు నెహ్రూ నగర్ లోని బద్ది పోచమ్మ ఆలయంలో రాగిడి రజిని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గంధం జోత్స్న మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉండే నాయకుడు మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ముఖ్య నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రజిత రెడ్డి ,సంధ్య,జానకి,లక్ష్మి కుర్నా ,స్వప్నా ,మంజుల,భాగ్యలక్ష్మి ,రేణుక,తుముల లక్ష్మి ,సబిత మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

# జన జాతర బహిరంగ సభ విజయవంతానికి సన్నాహక సమావేశం




**-భారీగా తరలి రావాలని పరమేశ్వర్ రెడ్డి పిలుపు**

**ఉప్పల్, ఏప్రిల్ 5( వాస్తవ తెలంగాణ ):**దేశంలో మోడీ పాలన పోయి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలంటే మనమంతా సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రంలోని అన్ని ఎంపీలను గెలిపించుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఇందులో భాగంగా తుక్కుగూడలో ఈనెల 6న తలపెట్టిన జన జాతర బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఉప్పల్ నియోజకవర్గం ప్రతి డివిజన్ నుంచి వేలాది మందిని తరలించాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. జన జాతర బహిరంగ సభ విజయవంతానికి ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లో సన్నాహక సమావేశాలను

# బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్




చిలుకానగర్, ఏప్రిల్ 5( వాస్తవ తెలంగాణ ): జి హెచ్ ఎం సి స్టాండింగ్ కమిటీ మెంబర్, చిలుకా నగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ చిలుక నగర్ డివిజన్ లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భముగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలతో ఘన నివాళులు అర్పించారు. షెడ్యూలు కులాల సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఘనంగా పూలమాలతో నివాళులు అర్పించడం జరిగింది అనంతరం కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత మాట్లాడుతూ భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ గొప్ప రాజకీయ వేత్తగా సామాజిక సమానత్వం కోసం జీవిత కాలం పోరాడారని కొనియాడారు. అనేక పదవులను చేపట్టి తనదైన ముద్రను వేశారని వెల్లడించారు. ఆయన జీవిత పర్యంతం బడుగు వర్గాల అభ్యున్నతికై కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల సేవా సంఘం అధ్యక్ష కార్యదర్శులు కొండ్ర రాములు, పల్నాటి డేవిడ్, కార్యవర్గం నీరుడు అంజన్ కుమార్, ఎడ్ల పరమేష్, పార్నంది నర్సింగ్ రావు,అంతగాలా అశోక్, రామచందర్, కృష్ణ యాదగిరి, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు పల్లె నర్సింగ్ రావు, ఎదుల కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్, పిట్టల నరేష్ ముదిరాజ్, బాణాల నారాయణరెడ్డి ,చేర్యాల శ్రీనివాస్, అల్లిబిల్లి మహేందర్, శ్రీనివాస్ యాదవ్, మహమూద్,మాస శేఖర్,రవీందర్ గౌడ్, షఫీ, తిరుమలేష్, ఘోసే, యాదగిరి పోచయ్య,సుందర్, తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్ గిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు అమరేందర్ రెడ్డి కి అభినందనలు



మల్కాజ్ గిరి, ఏప్రిల్ 5 (వాస్తవ తెలంగాణ) : మల్కాజ్ గిరి డిస్టిక్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా నియమితులైన ఎన్. అమరేందర్ రెడ్డి ని శుక్రవారం మర్యాదపూర్వకంగా ఉమెన్ రైట్స్ జాతీయ జనరల్ సెక్రెటరీ సతీష్ దేవరకొండ, శ్రీ హర్షిని, ఎన్జీవో ఫౌండర్ భవాని ప్రసాద్ , మన స్నేహం ఫౌండేషన్ ఫౌండర్ కావేరి తదితరులు కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సతీష్ దేవరకొండ మాట్లాడుతూ మల్కాజ్ గిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా అమరేందర్ రెడ్డి నియామకం కావడం అందరికీ న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఇఫ్తార్ విందు లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి




రామంతపూర్, ఏప్రిల్ 5( వాస్తవ తెలంగాణ ): రామాంతపూర్ డివిజన్ టీవీ కాలనీ లో బాసూ అద్వర్యం లో ఎర్పాటు చేసిన ఇఫ్తార్ విందు లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ గంథం జోత్స్న నాగేశ్వరావు తో కలిసి పాల్గోన్నారు. ఈ కార్యక్రమం లో ముస్లిం సోదరులు మరియు బిఆర్ఎస్ నాయకులు ముస్తాక్ డివిజన్ అధ్యక్షులు ,సంపత్ రావు ,జహంగీర్ ,సురం శంకర్ ,చాంద్ పాషా,నరేష్ , సాలార్ ,ఫయాజ్ ,తుట్ నరసింహ,శ్రీనివాస్ మద్దురి ,శ్రీనివాస్ రెడ్డి ,రఫీక్ , సంధ్య ,మంజుల ,తదితరులు పాల్గోన్నారు.

# ఎం డి ఆర్ ఫౌండేషన్ ఆద్వర్యంలో అనాద శవానికి అంత్యక్రియలు

**కుళ్ళిపోయిన స్థితిలో వున్న అనాద శవానికి అంత్యక్రియలకు**
**ఆర్థిక సహకారం అందించిన పృథ్వీరాజ్**



అమీన్పూర్,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మండలం పరిధిలోని సుల్తాన్పూర్ మరియు గండిగూడెం రింగురోడ్డు సమీపంలో 30 నుంచి 35 సంవత్సరాలు మధ్యలో ఉన్న పూర్తిగా కుళ్ళిపోయిన స్థితిలో గమనించినటువంటి ప్రజలు వాసన బాగా రావడంతో పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించగా, అతని గురించి ఎటువంటి సమాచారం అందకపోవడంతో ఎమ్ డిఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ పృథ్వీరాజ్ ఆర్థిక సహాయంతో ఎమ్ డిఆర్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ మధు అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది.

# రెండు ఇండ్లలో బంగారం చోరీ



అమీన్ పూర్,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి దొంగలు హల్ చల్ సృష్టించారు. హెచ్ఎంటి కాలనీ రమాదేవి, ఆర్టీసీ కాలనీ వెంకటరమణ రెండు ఇండ్లలో 17 తులాల బంగారాన్ని తస్కరించారు. శుక్రవారం ఘటనపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి సిసి ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు చేపట్టారు.

# మహనీయుల చరిత్ర తెలిపేందుకే జయంతోత్సవాలు కలెక్టర్ వల్లూరు క్రాంతి



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి జిల్లా మహనీయుల చరిత్ర నేటి తరానికి తెలిపేందుకు వారి జయంతోత్సవాలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. బాబు జగ్జీవన్ రావు 116వ జయంతి సందర్భంగా సంగారెడ్డి లోని ఆయన విగ్రహానికి శుక్రవారం పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన ఉత్తమమైన వ్యక్తి అని ఆయనతో ఉన్న ఉన్నత పదవులు పొంది మంచి అభివృద్ధి పథంలో నడిపినటువంటి మహనీయులని స్వతంత్ర సమరయోధుల్లో ఒకరుగా బాబు జగ్జీవన్ రావు ఉంటారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ చెన్నూరి రూపేష్ జిల్లా ఎస్పీ అభివృద్ధి అధికారి అఖిలేష్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# బాబూ జగ్జీవన్‌రాం సేవలు స్ఫూర్తిదాయం

**– జిల్లా కలెక్టర్ హరి నారాయణన్.**

నెల్లూరు, ఏప్రిల్ 5 :(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):దేశ స్వాతంత్ర్య ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు అందాలన్న లక్ష్యంతో, సమసమాజ స్థాపన కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ అని, వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు సమ సమాజ స్థాపనలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ శ్రీ ఎం హరినారాయణన్ పిలుపునిచ్చారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం ఉదయం నగరంలోని వేదాయపాలెం కూడలిలో గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి కలెక్టర్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో ప్రతిఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందాలని, అన్నివర్గాలు ఆనందంగా జీవించాలని వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేసిన గొప్ప మహనీయులు డా. బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. గొప్ప పరిపాలనాదక్షుడు జగ్జీవన్‌రాం అని, ఆయన ఏ శాఖలో పనిచేసినా ఆ శాఖకు వన్నె తెచ్చారని, వారు కేంద్ర మంత్రివర్గంలో ఒక్క ఆర్థిక శాఖ మినహాయించి మిగిలిన ప్రధాన శాఖలన్నీ నిర్వర్తించారన్నారు. కేంద్ర కార్మిక శాఖామంత్రి గా పనిచేసిన సమయంలో కార్మికుల హక్కుల పరిరక్షణకు, కార్మికుల ఉద్యోగ భద్రతకు కృషి చేశారన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ఒక



సామాన్యమైన పేద కుటుంబంలో జన్మించి దేశానికే ఉప ప్రధానిగా పనిచేసిన వ్యక్తి అని అన్నారు. అదేవిధంగా కార్మిక, వ్యవసాయ శాఖ మంత్రిగా అనేక సంస్కరణలు తీసుకొని వచ్చి దేశానికే ఆదర్శంగా నిలిచారని, వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ సమ సమాజ స్థాపనలో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ వెల్ఫేర్ డిడి రమేష్, దళిత సంఘాల

# బాబు జగ్జీవన్ రామ్ జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి



జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. లవన్న

నెల్లూరు, ఏప్రిల్ 5 : (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):బాబు జగ్జీవన్ రామ్ జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ లవన్న అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా రెవెన్యూ అధికారి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు. అనేక పదవులను సమర్థవంతంగా నిర్వహించి దేశానికి గొప్ప పరిపాలన అందించారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ ఆ మహనీయుని ఆశయ సాధన కోసం దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎ. ఓ శర్మ, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# 14 వరకే ఓటర్ నమోదుకు అవకాశం

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి నియోజకవర్గం లోని ఎనిమిది మండలాలలో అర్హులైన ఓటర్లు నమోదుకు ఈ నెల 14వ తేదీ వరకు గడు వు ఉందని ఎన్నికల అధికారి రాజా రమేష్ ప్రేమ్ కుమార్ తెలిపారు 18 ఏళ్లు పైబడిన వాళ్లు ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు ఆన్లైన్లోతోపాటు మాన్యువల్ గా బూతు లెవెల్అధికారులు తాసిల్దార్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు



# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగజీవన్ రాయ్ 117వ జయంతి వేడుకలు



**ఉదయగిరి లోని అరుంధతి పాలెం సెంటర్ నందు**

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు స్థానిక అరుంధతి పాలెం సెంటర్ నందు దళిత,బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీ వర్గాల వారితో కలిసి జయంతి వేడుకలను ఎమ్మార్పీయస్ ఆధ్వర్యంలో నిర్వహించినాము. 1908 ఏప్రిల్ 5వ తేదీన బీహార్ రాష్ట్రంలో భోజాపూర్ జిల్లా, చంద్వా గ్రామంలో జన్మించాడు. అతి చిన్న వయసులోనే శాసన సభకు ఎన్నికయినాడు. భారత పార్లమెంటులో మొట్టమొదటి కార్మిక శాఖ మంత్రి గాను, వ్యవసాయ శాఖ మంత్రి గా రక్షణ శాఖ మంత్రిగా ఇంకా అనేక శాఖలకు కేంద్ర మంత్రిగా పనిచేసి భారత పార్లమెంటుకు ఉప ప్రధానమంత్రిగా కూడా చరణ్ సింగ్ నేతృత్వంలో ఆయన సేవలను ఈ భారత పార్లమెంటు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆయన సేవలను వినియోగించుకున్నారు. అంటరానితనం నిర్మూలనకు ప్రత్యేక పాత్ర పోషించారు. 40 సంవత్సరాల పాటు పార్లమెంటులో కేంద్ర మంత్రిగా అనేక పదవులను పొందిన వ్యక్తిగాను ,భారత దేశంలో ఆహార సంక్షోభం ఉన్నప్పుడు ధనవంతు క్రియాశీలక పాత్ర పోషించి ఇందిరాగాంధీ ప్రభుత్వం లో ఆహార సంక్షోభాన్ని నిర్మూలించాడు. ఇంకా చెప్పుకుంటూ పోతే అనేక విషయాలు నేటి సమాజం వారికి తెలియజేయవచ్చు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీయస్ నాయకులు బకీర్ జాషువా, బెజవాడ బాల గురవయ్య, బెజవాడ నానాజీ, ఎద్దల మధు కిరణ్, నల్లిపోగు హజరత్, బడుగు , మైనార్టీ వర్గాల నాయకులు మతకాల నాగేంద్ర యాదవ్, పఠాన్ మొహిద్దిన్ ఖాన్, బాదుల్లా, రాజశేఖర్ పలువురు పాల్గొని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కు నివాళులు అర్పించి, ఆయన యొక్క అడుగుజాడల్లో నడవాలని జయంతి వేడుకల్లో పలువురు మాట్లాడారు.

# అల్లీపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి





నెల్లూరు(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ): అల్లీపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నెల్లూరు రూరల్ టీడీపీ ఇంఛార్జి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కి, నెల్లూరు రూరల్ టీడీపీ ఇంఛార్జి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కి బ్రహ్మరథం పట్టిన 2వ డివిజన్ ప్రజలు.రాష్ట్రంలో వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ప్రజావ్యతిరేక పాలనను వ్యతిరేకించి 16 నెలల అధికారాన్ని వదులుకొని తిరగబడ్డ ఎమ్మెల్యే మీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. తెలుగుదేశం పార్టీ తరపున నెల్లూరు పార్లమెంటు సభ్యులుగా పోటీచేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారిని, నెల్లూరు రూరల్ శాసనసభ్యులుగా పోటీచేస్తున్న కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ని సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించండి. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. ఒక చేత్తో పది రూపాయలు ఇచ్చి, ఇంకో చేత్తో వంద రూపాయలు లాక్కునే ఈ దుర్మార్గపు వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపండి. నెల్లూరు రూరల్ టీడీపీ ఇంఛార్జి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే వాలంటీర్లకు ఇంకా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తారు. నెల్లూరు రూరల్ టీడీపీ ఇంఛార్జి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే నెలకు 4వేల రూపాయల పెన్షన్ ను నేరుగా ఇంటివద్దకే అందిస్తారని నెల్లూరు రూరల్ టీడీపీ ఇంఛార్జి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు.

# కొత్తపల్లిలో వడ దెబ్బకు వృద్ధురాలి మృతి



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మండల పరిధిలోని బండగానిపల్లి పంచాయతీ కొత్తపల్లి గ్రామానికి చెందిన మూలే చిన్న నాగమ్మ 90 సంవత్సరాలు వడదెబ్బకు మృతి చెందింది గత పది రోజులుగా ఈ ప్రాంతంలో కాస్తున్న ఎండలకు త్రివర అస్వస్థకు గురైంది విషయము తెలుసుకున్న ఉదయగిరి ఎంపీపీ మూలే పద్మజ వినయ్ రెడ్డి మాజీ సర్పంచ్ మూలే సుబ్బారెడ్డి ఆమె భౌతిక గాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు



# ఉదయగిరిలో సిద్ధం సభకు ఏర్పాట్లు పూర్తి

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : కావలిలో శనివారం జరిగే మేమంతా సిద్ధం కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఉదయగిరి వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి కార్యాలయం లో తెలిపారు నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలకు సంబంధించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కార్యక్రమానికి చూసేందుకు వచ్చే ప్రజల కోసం 169 బస్సులు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు

# ఉదయగిరి బస్టాండ్ సెంటర్ నందు బాబు జగజ్జీవన్ రాయ్ జయంతి వేడుకలు

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : నియోజకవర్గం కేంద్రమైన ఉదయగిరి బస్టాండ్ సెంటర్లో అణగారిన వర్గాల కి అండగా నిలిచి సమసమాజ స్థాపన కొరకు పోరాడిన స్వాతంత్ర సమరయోధులు డా. బాబు జగజ్జీవన్ రావు జయంతి సందర్భంగా ప్రియతమ ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేకపాటి రాజ గోపాల్ రెడ్డి సూచనమేరకు ఉదయగిరి ఎంపిపి మూలె పద్మజా వినయ్ కుమార్ రెడ్డి, ఉదయగిరి మండల పార్టీ అద్యక్షులు సిఎం ఓబుల్ రెడ్డి ఆద్వర్యం లో ఉదయగిరి మండలం నాయకులు నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీపీ మూలే పద్మజా వినయ్ రెడ్డిలు సుబ్బారెడ్డి వక్స్ బోర్డ్ డైరెక్టర్ గడియాల్సి ఎస్థాని సలీం, శకునాలపల్లి సర్పంచ్ కల్లూరు వెంకటేశ్వర రెడ్డి భాష ఎంపీటీసీ తిరుపతయ్య హాజరత్ ఉప్పుటూరు శీను పెంచలయ్య



ప్రసాదు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు



# ఉదయగిరిలో కమ్ముకున్న పొగ మంచు

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి ప్రాంతంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది అలాగే అర్ధరాత్రి నుంచి తెల్లవారుజామున 8 గంటల వరకు పొగ మంచు విపరీతంగా కురుస్తుంది ఉక్క పోత తో అల్లాడుతున్న వృద్ధులు, చిన్నారులు రాత్రి వేళలు చలితో ఇబ్బంది పడుతున్నారు ఈ పొగ మంచు కారణంగా మామిడి పూతకు తెగుళ్లు సోకి పూత రాలిపోయే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు




# ఉదయగిరిలో వైసీపీలో చేరిక

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మండల పరిధిలోని తిరుమలాపురం పంచాయతీలో గల గుడి నర్వ సున్నం వారి చింతల గ్రామాలకు చెందిన టిడిపి శ్రేణులు ఎంపీటీసీ అంబటి భాస్కర్ ఆధ్వర్యంలో మూలే వినయ్ రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు వారికి కండువా కప్పి వైసిపిలోకి ఆహ్వానించారు జగనన్న సంక్షేమ అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలోకి చేరడం శుభ పరిణామం అని ఎంపీపీ మూలే పద్మజ వినయ్ రెడ్డి అన్నారు భవిష్యత్తులో ఏ విషయానికైనా మీకు నేను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు

# బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి వీపీఆర్, నారాయణ కృషి చేస్తారు.

**ఇంటింటి ప్రచారంలో టీడీపీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి.**

నెల్లూరు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):నెల్లూరు సిటీ నియోజకవర్గం 49వ డివిజన్ లోని పలు ప్రాంతాల్లో నేడు టీడీపీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి టీడీపీ జనసేన బీజేపీ కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు, పొంగూరు నారాయణ గార్లకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రాబోయే కూటమి ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉందని, మేనిఫెస్టోలో అనేక అంశాలను పొందుపరచారని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో అనేక రకాల కొర్రీలతో అనేక మందికి లబ్ధి చేకూరలేదని అన్నారు. వీపీఆర్ గారు ఏ సాయం అడిగినా కాదనకుండా చేసిన వైనాలు, గతంలో టీడీపీ హయాంలో నారాయణ గారు చేసిన అభివృద్ధిని ఏ ఒక్కరూ



మరచిపోలేదని, ప్రతి చోట ప్రజలే గుర్తు చేస్తున్నారని అన్నారు. ప్రజల అపూర్వ ఆదరణతో భారీ మెజారిటీతో ఇరువురూ గెలవడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రావ్ జయంతికి ఘన నివాళులు



సంగారెడ్డి వాస్తు తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్ :బాబు జగ్జీవన్ రావ్ జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్. ఉప ప్రధాని కార్మిక శాఖ మంత్రిగా దేశ అభివృద్ధి ప్రదాతగా బాబు జగ్జీవన్ రావ్ జీవితం ఆదర్శనీయమన్నారు. మొదటిసారి అంటరానితనం అన్నివేతకు గురి అయిందని దళితుల పక్షాన నిలబడి కుల వ్యవక్షపై ఆగ్రహించిన తొలి నాయకులు బాబు జగ్జీవన్ రావ్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు జైపాల్ కాసాల బుచ్చిరెడ్డి నరహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పైటర్ డాక్టర్ బాబు జీగీవన్ రామ్ జయంతి

సదాశివపేట వాస్తవతెలంగాణ న్యూస్ ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో బాబు జగ్జీవన్ రావు జయంతి సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పూలమాల బాబు జగ్జీవన్ రావు విగ్రహానికి పూలమాల వేశారు మరియు సదాశివపేట పట్టణ నాయకులు నాగరాజ్ ప్రభు తదితరులు పాల్గొన్నారు



# అభినవ్ అన్న నేతృత్వంలో మేకపాటి రాజ గోపాల్ రెడ్డి గెలుపు కోసం ఉరకలేస్తూన్న ఉదయగిరి వై సీ పి దళం.

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :తండ్రి గెలుపు కోసం నిరంతరము గ్రామాల లో పర్యటిస్తూ నాయకులు కార్యకర్తల ని సమన్వయం చేస్తూ నూతనోత్తేజం నింపుతూ ముందుకుసాగుతున్న అభినవ్ రెడ్డి 40 సంవత్సరాలు గా ఉదయగిరి నియోజకవర్గం ప్రజలకి సేవ చేస్తున్న మేకపాటి కుటుంబం నుండి అభినవ్ రెడ్డి అనే నేను అంటూ నియోజకవర్గం ప్రజలకి నీడగా నా తండ్రి గెలుపుకి తోడుగా అంటూ నిత్యం నియోజకవర్గం ప్రజలతో మమేకమై నియోజకవర్గం అభివృద్ధి తన ముందున్న తక్షణ కర్తవ్యం అంటున్న అభినవ్ రెడ్డి అన్న.అభినవ్ అన్న పై రోజు రోజుకి పెరుగుతున్న ఉదయగిరి నియోజకవర్గం ప్రజల ప్రేమ... అభినవ్ అన్న వెంట ఉత్సాహం గా ఉరకలేస్తూ మేము సైతం మీతోనే అంటున్న యువత.అభినవ్ రెడ్డి మార్క్ రాజకీయమ్ తొ తేదేపా నేతల గుండెల్లో గుబులు మీ ప్రేమ అభిమానాలతో నాన్న గెలుపు లాంఛనమే.40,000 మెజార్టీని మించడం మన ధ్యేయం. ప్రతి ఒక్కరూ విభేదాలు పక్కనపెట్టి పనిచేయండి రానున్న రోజుల్లో ఉదయగిరి నియోజకవర్గం ని అభివృద్ధి చేసుకుని మీకు సేవ చేసే భాగ్యం కల్పించండి... ప్రియతమ యువనేత ఉదయగిరి నియోజకవర్గం భవిష్యత్తు తరాల ఆశాకిరణం





## గెలిపించండి అండగా నిలుస్తా

సీతారామపురం, ఏప్రిల్ 05 వాస్తవ తెలంగాణ ప్రతినిధి :అభివృద్ధి సంక్షేమాలు అనేవి తెలుగుదేశం పార్టీకి రెండు కళ్ళు లాంటివి అని ఉదయగిరి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని గుండుపల్లి, పప్పులేటిపల్లి పంచాయతీలలో పల్లె పల్లెకు కాకర్ల కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేసి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా ఇతర దేశాలకు వెళ్లి వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా స్థిరపడి సొంత ఊరికి సేవ చేయాలని దృక్పథంతో గత మూడు సంవత్సరాల క్రితం ఉదయగిరి ప్రాంతానికి వచ్చి కాకర్ల ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను చేపట్టామని మిగిలిన జీవితం మొత్తం ఉదయగిరి ప్రాంతానికి సేవ చేస్తూ ప్రజలకి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామన్నారు.టిడిపి నెల్లూరు పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాకర్ల సురేష్ కు రాజకీయాలు కేవలం సేవ చేయడానికి మాత్రమేనన్నారు. నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వి పి ఆర్ ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న సేవలు అసామాన్యం అన్నారు. విపిఆర్ అమృత ద్వారా, వి పి ఆర్ విద్య, విపిఆర్ వైద్యం, విపిఆర్ వాత్సల్యం వంటి అనేక సేవల ద్వారా పేద ప్రజలను ఆదుకుంటున్నారని, అదేవిధంగా కాకర్ల ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న తనకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి ఉదయగిరి ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15000 చొప్పున నగదు జమ చేస్తామన్నారు. ఆడబిడ్డ నిధి నుంచి 18 ఏళ్లు నిండిన ప్రతి స్త్రీకి నెలకు 1500 రూపాయలు అందిస్తామన్నారు. దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లను అందిస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామన్నారు. ప్రతి రైతుకు ఏటా 20వేల రూపాయల ఆర్థిక సహాయం చేస్తామన్నారు. ఇంటింటికి మంచినీరు పథకం కింద ప్రతి ఇంటికి రక్షిత తాగునీటి కొళాయి కనెక్షన్లను అందించి, సుమారు 20 లక్షల మంది యువతకు ఉపాధిని కల్పించి, నిరుద్యోగులకు యువగలం నిధి నుంచి నెలకు 3000 నిరుద్యోగ భృతిని అందజేసామన్నారు. పెన్షన్ 4000 రూపాయలు అందించి ఆదుకుంటామన్నారు. ఇలా అన్ని వర్గాల వారిని తెలుగుదేశం ప్రభుత్వం ఆదుకుంటుందని కావున చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకొని సంక్షేమం అభివృద్ధి వైపుగా రాష్ట్రాన్ని ముందుకు నడిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ కప్ప ప్రభాకర్ రాజు, మాజీ జెడ్పిటిసి కలివెల జ్యోతి, మాజీ ఎంపీపీలు కల్లూరి జనార్దన్ రెడ్డి, నేలటూరి అబ్రహం, మండల టిడిపి నాయకులు చింతల శ్రీనివాసులు, గాజులపల్లి చంద్రారెడ్డి, సర్పంచులు కొడవటికంటి భాగ్యమ్మ, కల్లూరి వెంకటరెడ్డి, ముత్తూరు వెంకటసుబ్బయ్య, ఆదయ్య, జనసేన నాయకులు భోగి నేని కాశీరావు, ఆలూరు రవీంద్ర, పాలిశెట్టి శ్రీనివాసులు, టిడిపి నాయకులు పిడుగు రమేష్, కలివేల బాలస్వామి, వెంగళశెట్టి వెంకటేశ్వర్లు, జాషువా వెంకమ రాజు, కరుణాకర్, ఆలూరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# కాకర్ల విజయానికి కృషి: గంధం వెంకటయ్య జనసేన నాయకుడు

సీతారామపురం:ఏప్రిల్ 05 వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి నియోజకవర్గ టిడిపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ కు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి ఉదయగిరి అభివృద్ధికి సహకరించాలని సీతారామపురం మండలంలోని ఒగూరు వాండ్ల పల్లి గ్రామానికి చెందిన జనసేన నాయకులు గంధం వెంకటయ్య తెలిపారు. శుక్రవారం టిడిపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి మద్దతును ప్రకటించారు. సీతారామపురం మండలంలో జనసేన తరఫున పర్యటించి టిడిపి విజయానికి కృషి చేస్తానని, ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడుని చేసుకుని రాష్ట్ర అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. రాజకీయాలలోకి రాకముందే ఎన్నో సేవ కార్యక్రమాల ద్వారా ప్రజలకు దగ్గరైన వ్యక్తులు టిడిపి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ లు అని వారిని గెలిపించుకుని ఉదయగిరి ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందామని అన్నారు.





## వైసిపి గెలుపుకి కృషి చేస్తా

సీతారామపురం మార్చి 5 వాస్తవ తెలంగాణ ప్రతినిధి: సీతారామపురం మండలంలోని మారం రెడ్డి పల్లె పంచాయతీకి చెందిన శీను అనే వైసిపి వీరాభిమాని వైసీపీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, వైసీపీ గెలుపుకి పనిచేస్తానన్నారు. శుక్రవారం నెల్లూరు ఎమ్మెల్సీ వైసీపీ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావుని కలిశారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీ ప్రభంజనం సాధిస్తుందని సీతారామపురం మండలంలో అత్యధిక మెజార్టీ వస్తుందని ధీమా

# బావితరాల భవిష్యత్తుకు ఓటు వేయండి





### మాజీ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

చేజర్ల ఏప్రిల్ 05 (వాస్తవ తెలంగాణ ప్రతినిధి) మండల కేంద్రంలో శుక్రవారం ప్రజాగళం బహిరంగ సభను నిర్వహించారు.మొదటిగా ర్యాలీగా బయలుదేరిన ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మేకపాటి చంద్రశేఖర రెడ్డిలు పాల్గొని బారీ జన సందోహం నడుమ సభా వేదికకు చేరుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులతో పాటు జనసేన బిజెపి మండల నాయకులు పాల్గొన్నారు.మాజీ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ వైసిపి పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని తెలిపారు. బావితరాల భవిష్యత్తు బాగుపడాలంటే నారా చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రి ని చేసుకోవాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు కొమ్మి లక్ష్మయ్య నాయుడు కిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ తాళ్లూరు గిరినాయుడు పాల్గొని మాట్లాడుతూ ఆనంకు ఓటు వేసి గెలిపించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఆత్మకూరు నియోజకవర్గ కన్వీనర్ కందిపల్లి మల్లికార్జున మాట్లాడుతూ డబుల్ ఇంజన్ సర్కార్ తో ఎన్డియే కూటమి అధికారంలోకి రాబోతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చేజర్ల మండల టిడిపి నాయకులు రావి పెంచల రెడ్డి కుటుంబ సభ్యులు జనసేన భారతీయ జనతా పార్టీ నాయకులు కుంకు బాలయ్య నాయుడు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హక్కులు చట్టరూపం దాల్చేలా పోరాడిన ఫైటర్ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్.



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని డాక్టర్ బాబుజగ్జీవన్ రామ్ 116 వ జయంతి సందర్భంగా బుడ్డ భాగ్యరాజ్ ఆధ్వర్యంలో ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా బుడ్డ భాగ్యరాజ్ మాట్లాడుతూ రాజ్యాంగంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం చట్టాలను రూపకల్పన చేసి హక్కులు అందించడంలో కృషి చేశారు అన్నారు. కార్మిక శాఖ మంత్రిగా, రైల్వే శాఖ మంత్రిగా, వ్యవసాయ శాఖ మంత్రిగా, పనిచేసి బడుగు బలహీన వర్గాల కోసం చట్టసభల్లో పోరాడిన విధానం ఆయన ద్వారా పొందిన మేలు మర్చిపోలేనిది

అతి చిన్న వయసులోని ఎమ్మెల్యేగా మంత్రిగా 50 ఏండ్ల గొప్ప పార్లమెంటరీగా 30 ఏళ్లు కేంద్రమంత్రిగా వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖలో బాధ్యతలు నిర్వహిస్తూ ఓటమెరుగని మహానేతగా ప్రపంచ రికార్డు పొందిన వ్యక్తి హరిత విప్లవ సృష్టికర్త యుద్ధ రంగ వ్యూహకర్త జగ్జీవన్ రామ్ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో. తూప్రాన్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పసుల నరసింహా రావు, జనరల్ సెక్రెటరీ గజ్జల కృష్ణ, వివిధ దళిత సంఘాల నాయకులు మల్లికార్జున గౌడ్, సర్గల రాములు, కాల కంటి సత్యనారాయణ, ప్రకాష్ పాస్టర్, మహమ్మద్ అప్సర్, మహేష్ యాదవ్, రవి ముదిరాజ్, బాయికాడి ఆంజనేయులు,రమేష్, పల్లెపాటి మాధవి, ఢిల్లీ పుష్ప, వివిధ నాయకులు మీడియా మిత్రులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ వెంటనే మాఫీ చేయాలి

**భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి డిమాండ్**

పటాన్‌చెరు, వాస్తవ తెలంగాణ న్యూస్:రాష్ట్రంలో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ నాలుగు నెలలు అయినా సరే రైతులకు రుణమాఫీ చేయడం లేదని జిల్లా రైతుల పక్షాన ఆమె డిమాండ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కిషన్ మోచ ఆధ్వర్యంలో నిర్వహించిన సత్యాగ్రహ దీక్షలో ఆమె పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్లమెంటు సభ్యులు జాతీయ ఓబిసి మోచా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ విచ్చేసినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాకముందు రైతులకు రుణమాఫీ రెండు లక్షల రూపాయలు వెంటనే మాఫీ చేస్తామని అదేవిధంగా రైతులకు రైతు బీమా రైతుబంధు పథకాలను అమలు చేస్తామని ఆరు గారెంటీలు అమలు చేస్తామని వాగ్దానం చేయడం జరిగింది. కానీ ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు అవుతున్నా కూడా ఇంతవరకు రైతుకు చేసింది ఏమీ లేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్ పాలన సాగిస్తున్నారని అదేవిధంగా సాగితే రేవంత్ రెడ్డి కూడా కేసీఆర్ గతి పడుతుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నుంచి రైతులకు వెంటనే రెండు లక్షల రూపాయల రుణమాఫీ రైతుబంధు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లా ప్రధాన కార్యదర్శిలు, జిల్లా సీనియర్ నాయకులు జిల్లాల్లో ఉన్న మండల అధ్యక్షులు మరియు శక్తి కేంద్ర ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు.



# పరమేష్ ముదిరాజ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బి ఆర్ టి యు అధ్యక్షులు సంబు ప్రభాకర్



మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్:కార్మికుల సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాడుతూ వారి పరిష్కారానికి కృషి చేస్తున్న మేడ్చల్ మండల బి ఆర్ టి యు అధ్యక్షులు పరమేష్ ముదిరాజ్ మునుమందు మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మేడ్చల్ జిల్లా బి ఆర్ టి యు అధ్యక్షులు సంబు ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం పరమేశ్ ముదిరాజ్ పుట్టినరోజు సందర్భంగా మేడ్చల్ జిల్లా బి ఆర్ టి యు అధ్యక్షులు సంబు ప్రభాకర్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు పరమేష్ ముదిరాజ్ తో కేక్ కట్ చేయించి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. పరమేష్ ముదిరాజ్ మున్ముందు మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆ భగవంతుడిని కోరుకున్నట్లు ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిన్న, ఆంజనేయులు, రమేష్, వినోద్ తదితరు పాల్గొన్నారు.

## రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్



సంగారెడ్డి రెడ్డి, వాస్తవ తెలంగాణ న్యూస్:ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రైతులకు వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేయాలని రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె లక్ష్మణ్ డిమాండ్ చేశారు. సంగారెడ్డిలోని కొత్త బస్టాండ్ వద్ద రైతు సత్యాగ్రహ దీక్ష కార్యక్రమాలు శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం పలమైందని ఆరోపించారు. దీక్షలో జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ విజయానికి కలిసికట్టుగా కృషి చేద్దాం: జగ్గారెడ్డి



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కొండాపూర్ మండల నియోజకవర్గ కార్యకర్తల సమావేశం లో మాట్లాడుతూ జగ్గారెడ్డి ఇందిరాగాంధీ ప్రతినిధం వహించిన మెదక్ పార్లమెంటులో కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి కృషి చేద్దామని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. గత ప్రభుత్వం కంటే మెరుగైన సేవలు చేస్తున్నాం కాబట్టి మన ఎంపీ అభ్యర్థి అయిన నీలం మదుకు మనము గెలిపించుకోవాలని 100 రోజుల పాలనలో రాష్ట్ర ప్రభుత్వం చేసినటువంటి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లి గ్రామస్థాయిలో అందరికీ తెలియజేయాలని తెలిపారు. మహిళలకు ఫ్రీ బస్సు, మరియు జీరో కరెంటు, అలాగే 500 కే గ్యాస్ సిలిండర్, తులము బంగారం లాంటి మనసు స్కీములు ఉన్నాయి అందుకని ప్రజల్లోకి వెళ్లి తెలిపి పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించుకోవాలని కొండాపూర్ మండలం మల్కాపూర్ శివారులోని వెంకటేశ్వర గార్డెన్ లో నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో శుక్రవారం ఆయన వివరించారు.

# రామగుండం నియోజకవర్గం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ నూట పదహారవ జయంతి వేడుకలు

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు )శుక్రవారం రోజు స్థానిక మార్చి5 స్వతంత్ర సమరయోధుడు మాజీ భారత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బీజేపీ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ గొప్ప సంఘ సంస్కర్త అని బీహార్ రాష్ట్రం లోని బలహీన వర్గాల నుండి వచ్చిన గొప్ప వ్యక్తి అని సమ సమాజ స్థాపన కోసం కృషి చేసిన మహానియుడని తెలిపారు బీజేపీ విట్టల్ నగర్ మండల అధ్యక్షులు అడ్డురి రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి రాజేష్,సీనియర్ నాయకులు కొమ్మ శ్రీనివాస్,జనగామ మండల అధ్యక్షులు మామిడి సంపత్,నాయకులు చిలుక శంకర్,కుమ్మరి మల్లేష్,సల్ల వేణు రెడ్డి,పంగ రవి,వడ్డేపల్లి సదానందం,దుబ్బాసి లక్ష్మణ్,కాసిపేట సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# బాబు జగ్జీవన్ రామ్ కు ఎమ్మెల్యే ఘన నివాళి



పటాన్‌చెరు, వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు డివిజన్ పరిధిలో భారత మాజీ ఉప ప్రధాని సంఘసంస్కర్త స్వాతంత్ర సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పూలమాలలు వేసి శుక్రవారం ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ కు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఘన నివాళి



సదాశివపేట,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణం పరిధిలో భారత మాజీ ఉప ప్రధాని సంఘసంస్కర్త స్వాతంత్ర సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పూలమాలలు వేసి శుక్రవారం ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగారాజు,ప్రభు మరియు కార్యకర్తలు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# తుక్కుగూడ సభ సక్సెస్ పైనే సీఎం ఫోకస్

**సభ ఏర్పాట్లను మంత్రులతో కలిసి పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

పటాన్‌చెరు, వాస్తవ తెలంగాణ న్యూస్: మంత్రులు ఎమ్మెల్యేలు , ఎంపీ అభ్యర్థులతో సీఎం భేటీ జన సమీకరణ పై మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీ అభ్యర్థులకు రేవంత్ రెడ్డి దిశానిర్దేశం అటవీ, పర్యావరణ , దేవాదాయ శాఖ మంత్రి, మెదక్ పార్లమెంట్ ఇన్చార్జి కొండా సురేఖతో కలిసి తుక్కుగూడ సభాస్థలికి వెళ్లిన ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ తుక్కుగుడ జన జాతర భారీ బహిరంగ సభ సక్సెస్ తో పాటుగా ఏర్పాట్ల పనుల గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన సమావేశానికి మెదక్ పార్లమెంట్ ఇంచార్జి, అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ హాజరయ్యారు. గురువారం సాయంత్రం సభ ప్రాంగణానికి చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు, ఎంపీ అభ్యర్థులు, ముఖ్య నేతలతో కలిసి సభ ఏర్పాట్ల పనులను పరిశీలించారు. సభ కోసం జరుగుతున్న పనులు ఎక్కడి వరకు వచ్చాయో? అన్నదానిపై ఏర్పాట్లను చూస్తున్న వారిని క్షుణ్ణంగా అడిగి తెలుదుకున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీ అభ్యర్థులు, ముఖ్య నేతలతో అనంతరం వారితో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... జన జాతర పేరిట కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న సభ వేదిక నుంచే సార్వత్రిక ఎన్నికల సమర భేరి మోగించనుందన్న విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోను ఈ వేదిక ద్వారా విడుదల విడుదల చేస్తామని, ఇందుకోసం మల్లికార్జున ఖర్గే, రాహుల్, ప్రియాంక గాంధీలు హాజ-రవుతున్నారని తెలిపారు. సభ విజయవంతానికి తమ తమ



నియోజకవర్గాల నుంచి భారీ ఎత్తున జనాన్ని సభకు తరలించాలని సూచించారు. సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నేతలు నాయకులు కార్యకర్తలను సిద్ధం చేయాలని దిశా నిర్దేశం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ జన జాతర సభ సక్సెస్ కు తమవంతుగా కృషి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఎంపీలు ఎమ్మెల్యేలు, ఎంపీగా పోటీ చేస్తున్న అభ్యర్థులు, అసెంబ్లీ, జిల్లాల ఇన్చార్జులు, ముఖ్య నేతలు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అలాగే ప్రస్తుతం మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీగా పోటి చేస్తున్న అభ్యర్థులను ఆయా నియోజకవర్గాలలో నెలకొన్న పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.



జిన్నారం, వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా బొల్లారం

## ఎమ్మెల్యే జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ జడ్పిటిసి

మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు మాజీ జడ్పిటిసి కోలన్ బాల్ రెడ్డి శుక్రవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునీత లక్ష్మారెడ్డికి మొక్కలు బహుకరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మద్ది వీరారెడ్డి, కౌన్సిలర్లు బీరప్ప యాదవ్, వాస్ దేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సునీత రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ జడ్పిటిసి

గుమ్మడిదల, వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల బీఆర్ఎస్ నాయకులు జడ్పిటిసి కుమార్ గౌడ్ శుక్రవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునీత లక్ష్మారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గుమ్మడిదల పార్టీ అధ్యక్షులు హుసేన్, సద్ది విజయ భాస్కర్ రెడ్డి,నల్లావల్లి మాజి సర్పంచ్ శ్రీనివాస్,బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



## సంస్కరణలకు రూపకర్త జగ్జీవన్ రామ్,బాబు జగ్జీవన్ రామ్ అంబేద్కర్ ఆశయాలను నెరవేరుస్తాం,ప్రజలు మార్పు కోరుతున్నారు రామగుండం అభివృద్ధికి కృతనిత్యంతో పని చేస్తా, ఎమ్మెల్యే మక్కన్ సింగ్,రాజ్ ఠాకూర్



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు )రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నిర్వాహణలో భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి కార్యక్రమాన్ని శుక్రవారం గోదావరిఖని పట్టణంలో ఘనంగా నిర్వహించారు, గోదావరిఖని పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపానగల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి రామగుండం శా-సనసభ్యులు జగ్జీవన్ రామ్ అంబేద్కర్ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు, కొంకటి లక్ష్మీనారాయణ, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, రామగుండం మాజీ శాసనసభ్యులు, కోరు కంటి చందర్, బిజెపి నాయకురాలు, కందుల సంధ్యారాణి, తోపాటు పలువురు కార్పొరేటర్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, తెలంగాణ మాదిగ హక్కుల దండోరా, వివిధ కుల సంఘాల నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు, అనంతరం జరిగిన జయంత్ ఉత్సవాల సభను ఉద్దేశించి రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడారు, దళితుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన మహోన్నతుడు భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు, కాంగ్రెస్ పార్టీలో దశాబ్దాల కాలం పనిచేసిన బాబు జగ్జీవన్ రామ్ 40 సంవత్సరాలపాటు దేశంలోనే అతి చిన్న వయసులో కేంద్ర మంత్రి పదవులను అధిరోహించిన గొప్ప మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు, ఈ దేశంలోని దళిత అనగారిన వర్గాల కోసం నిరంతరం శ్రమించిన మహోన్నతులు బాబు జగ్జీవన్ రామ్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రజలు మార్పులు కోరుతున్నారని రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని అభివృద్ధి దిశలో తీసుకువెళ్లడానికి కృషి చేస్తానన్నారు, గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర నుండి చౌరస్తా వరకు జగ్జీవన్ రామ్ మార్గంగా ఆయన నామకరణం చేశారు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ జగ్జీవన్ రావ్ ఆశయాలను కొనసాగించాలన్నారు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడారు, అణగారిన వర్గాల ప్రజల హక్కుల కోసం రక్షణ కోసం నిరంతరం పోరాటం చేసిన మహోన్నతుడు బాబు జగ్జీవన్ రావ్ అని అన్నారు, చిన్నతనంలోనే రాజకీయాల్లోకి అడుగుపెట్టిన జగ్జీవన్ రామ్ సుదీర్ఘకాలం రాజకీయాలలో ప్రజాప్రతినిధిగా కొనసాగిన చరిత్ర జగ్జీవన్ రామ్ ది అన్నారు, ఆయన ఆశయాలను అన్ని వర్గాల ప్రజలు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు, రామగుండం మాజీ శాసనసభ్యులు కోరు కంటి చందర్ మాట్లాడారు, బాబు జగ్జీవన్ రామ్ నిరంతరం దేశ ప్రజల అభ్యున్నతితోపాటు దళిత వర్గాల హక్కుల కోసం కృషిచేసిన గొప్ప త్యాగశీలి అన్నారు, బిఆర్ఎస్ ప్రభుత్వం బాబాసాహెబ్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల కొనసాగింపులో భాగంగా దళిత బందు ఇతరత్రా దళితుల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు, బాబు జగ్జీవన్ రామ్, దేశ రక్షణలో అనేక క్రియాశీలకమైనటువంటి నిర్ణయాలు తీసుకున్న గొప్ప మహోన్నతులన్నారు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్,కార్పొరేటర్లు, మహంకాళి స్వామి, బొంతల రాజేష్, అడ్డాల గట్టయ్య పెద్దల్లి తేజస్విని ప్రకాష్ పెంట రాజేష్,, ముస్తఫా, జనగాం కవితా సరోజిని, కుమ్మరి శ్రీనివాస్, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు,

# ప్రజల ఆదరణతో కాంగ్రెస్ పార్టీదే విజయం

**రామ-లక్ష్మణులుగా ఉంటాం**
**డబుల్ షూటర్లుగా పనిచేస్తాం**
**కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్**



**లక్షన్నర మెజారిటీ తీసుకొస్తాం.**
**పటాన్చెరువు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్**

పటాన్‌చెరు, వాస్తవ తెలంగాణ న్యూస్:అందరం కలిసి సమిష్టిగా ముందుకెళితే, ఈ ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని మెదక్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి నీలం మధు అన్నారు. కాంగ్రెస్ పార్టీ పటాన్చెరువు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి జన జాతర సభా సన్నాహక సమావేశం ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం రామచంద్రపురం శ్రీ కన్వెన్షన్లో నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఎంపీ అభ్యర్థి నీలం మధు మాట్లాడుతూ.. గతంలో చోటు చేసుకున్న ఘటనలను మర్చిపోయి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ ఎమ్ ఆర్ కార్యకర్తలు కలిసి సహకరించాలని కోరారు. నియోజకవర్గ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ తన అన్న లాంటివాడని ఇకపై తాము రామ,లక్ష్మణుల వలె కలిసివుండి, కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకెళ్తామని అన్నారు. ఇకపై పార్టీలో డబుల్ షూటర్లుగా పనిచేస్తామని అన్నారు. కాంగ్రెస్ అధిష్టానం తనపై నమ్మకం ఉంచి, ఎంపీ టికెట్ ఇవ్వడం జరిగిందని స్పష్టం చేశారు. ఇందుకు సహకరించిన కాంగ్రెస్ అధిష్టానానికి పెద్దలందరికీ ధన్యవాదాలు తెలిపారు. అందరినీ కలుపుకొని పోవాలని సూచించారు. ఎదుటి పార్టీలకు అవకాశం ఇవ్వకుండా ముఖ్య నాయకులు కార్యకర్తలు పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జన జాతర సభకు మెదక్ పార్లమెంటు పరిధి నుంచి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి సత్తా చాటాలని పిలుపునిచ్చారు. లక్షన్నర మెజారిటీ తీసుకొస్తాం. కాటా శ్రీనివాస్ గౌడ్ ఇక ఇద్దరం కలిసాం మెదక్ ఎంపీ ఎన్నికల్లో పటాన్చెరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో లక్షన్నర ఓట్ల మెజారిటీ లక్ష్యంగా కృషి చేస్తానని ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ అన్నారు. రాజకీయాలు పక్కనపెట్టి నీలం మధు అన్న గెలుపు కోసమే పాటుపడాలని పార్టీ



నాయకులకు పిలుపునిచ్చారు. గతంలో జరిగిన ఘటనలను తాము ఎప్పుడో మరిచిపోయామని, కొందరు కావాలనే రాజకీయం చేస్తున్నారని అన్నారు. తమ ఇద్దరి మధ్య గొడవలు పెట్టిన వ్యక్తి ఇటీవలే జైలు నుండి విడుదల అయ్యాన్నారు. మళ్లీ ఏదో రకంగా నష్టం కలిగించే ప్రయత్నాలు మొదలుపెట్టిన విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఇందిరా గాంధీ ప్రాతినిధ్యం వహించినటువంటి మెదక్ పార్లమెంట్ కు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం వచ్చిన నీలం మధును గెలిపించుకోని, మిగతా పార్టీలకు బుద్ధి చెప్పాలన్నారు. అందరం కలిసికట్టుగా పనిచేస్తే మెదక్ ఎంపీ అభ్యర్థికి కచ్చితంగా లక్షన్నర మెజార్టీ వస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో పటాన్చెరు పార్లమెంట్ ఇంచార్జ్ శ్యామ్ గౌడ్, నియోజకవర్గస్థాయి నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్లు, మున్సిపాలిటీ ప్రెసిడెంట్లు, పట్టణ అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు. భారీ జనం తరలింపుకు అంతా సిద్ధం

తుక్కుగూడ సభ తరలింపుకు కమిటీలు.మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడలో నిర్వహిస్తున్న జన జాతర భారీ బహిరంగ సభకు పటాన్చెరు నియోజకవర్గ నుంచి 30 వేల మందిని తరలించేందుకు అంత సిద్ధం చేశారు. ఇందుకుగాను సభకు తరలించేందుకు ప్రత్యేకంగా కమిటీలను కూడా వేశారు. పదిమందితో కలిసి ఒక వింగును సైతం ఏర్పాటు చేశారు. ఫుడ్, అబ్జర్వేషన్, ట్రాఫిక్ తదితరుల కమిటీలు సభకు తీసుకు వెళ్లినప్పటి నుండి తిరిగి చేర్చేంతవరకు నిమగ్నం అయ్యాయి. ముఖ్య నాయకులకు కేటాయించిన విధంగా కార్యకర్తలను సభకు తరలిస్తామని సన్నాక సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

# ముగిసిన ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరాలు

**బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్**
**విద్యార్థులు సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలి**

సదాశివపేట వాస్తవ తెలంగాణ ప్రతినిధి :తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డి ఎన్ ఎస్ ఎస్ యూనిట్స్ 2,3 మరియు 4 ల ఆధ్వర్యంలో ఏడు రోజులపాటు జరిగిన శీతాకాలం ఎన్ఎస్ఎస్ శిబిరాలు నేటితో ముగిసినయని తారా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. దత్తత గ్రామాలైన కలభగుర్, అంగడిపేట్ మరియు చింతలపల్లి గ్రామాలలో గత నెల 30.3.2024 నుండి 5.4.2024 వరకు జరిగిన శీతాకాల ప్రత్యేక శిబిరాలు ముగిసినాయని, ఈ శిబిరాలలో విద్యార్థులు ర్యాలీలు, అవగాహన కార్యక్రమాల ద్వారా సాంఘిక దురాచారాలైన మద్యపానం ధూమ-పానం బాల కార్మిక వ్యవస్థ బాల్య వివాహాలు వంటి వాటిపై, ఓటు హక్కు వినియోగముపై ప్రత్యేకంగా ర్యాలీలను నిర్వహించే గ్రామీణ ప్రాంత ప్రజలలో అవగాహన కల్పించినారని తెలిపినారు. గ్రామాలలో ప్రజల ఆర్థిక సామాజిక స్థితులు తెలుసుకొనుటకు ఆర్థిక సామాజిక సర్వేలు కూడా నిర్వహించడం జరిగిందని, అదేవిధంగా విద్యార్థులలో శ్రమ విలువను ఆత్మస్థైర్యాన్ని, మానసిక ప్రశాంతతను పెంపొందించుటకు ప్రత్యేకంగా నిపుణులచే ప్రసంగాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపినారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుటకు స్వచ్ఛభారత్ ద్వారా గ్రామాలలో ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపినారు.అదేవిధంగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఈ వర్గాల సంక్షేమానికి నిరంతరము పాటుపడిన వ్యక్తి మొదటి ఉప ప్రధానియైన వ్యవసాయ, రైల్వే, కార్మిక ,రక్షణ శాఖలను సమర్థవంతంగా నిర్వహించిన గొప్ప పార్లమెంటేరియన్ అయినటువంటి బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని తెలిపినారు. ప్రధానంగా రక్షణ శాఖ మంత్రిగా 1971లో భారత్తో జరిగిన పాకిస్తాన్ యుద్ధంలో తాను ప్రధాన పాత్రను నిర్వహించడం జరిగిందని తెలిపినారు. ఇతడు



సమాజంలో కుల వ్యవస్థ నిర్మూలనకు, నిరంతరము పోరాడి కూల రహిత సమాజాన్ని నిర్మించుటకు నిరంతరము పాటుపడినరని, అతని ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని తెలిపినారు. అదేవిధంగా చింతలపల్లి గ్రామము లోని శీతాకాల శిబిరానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బి. నాగలక్ష్మి ఎస్సై సంగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని, సైబర్ నేరాలకు సంబంధించి ప్రజలలో అవగాహన కల్పించవలసిన బాధ్యత య-ువతదేనని తెలిపినారు. షీ టీం సంతోషి మాట్లాడుతూ అమ్మాయిలు ఎక్కడైనా ఇబ్బందులకు గురైతే వారు 100 నంబర్ కు డయల్ చేసి గాని, షీ టీం ని సంప్రదించి గాని రక్షణ పొందవచ్చని తెలిపినారు.అనంతరం వివిధ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు నుమెంటోళ్ళతో పాటు, ప్రత్యేక శిబిరంలో పాల్గొన్న సర్టిఫికెట్లను అందించడం జరిగిందని తెలిపినారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన కలబపూర్ ఆలయ పూజారి పరమేష్ గారు, సంగారెడ్డి ఎస్సై నాగలక్ష్మి గారు, జి. అరవింద్ రవీందర్ ,హెడ్ కానిస్టేబుల్, షీ టీం సంతోషి, బాలికల శీతాకాల శిబిరానికి ఆశ్ర-యాన్ని కల్పించిన కృపా వర్మ గారు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ వెంకటేశం, డాక్టర్ పద్మజ, అధ్యాపక బృందము నరహరి, శ్యాంసుందర్, శ్రీనివాస్, నవీన్, దేవేందర్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ బాబు జగ్జీవన్ రావు 116వ జయంతి



కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ :సూరారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు బాబు జగ్జీవన్ రామ్ భవనంలో ఎమ్మార్పీఎస్ మరియు ఎం ఎస్పీ పార్టీ ఘనమైన నివాళులు అర్పించారు. మేడ్చల్ జిల్లా నాయకులు రాస మల్ల యాదగిరి మాదిగ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావు చూపిన బాటను ప్రతి ఒక్కరు అందిపుచ్చుకోవాలని అదేవిధంగా ఆయన సేవలు మరువరానివి అని పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ పార్టీ నాయకులు సంఫీ మహేష్ మాదిగ మేడ్చల్ జిల్లా మాదిగ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కనుమూరి. కురుమయ్య గడ్డం కురుమయ్య మాదిగ దళిత నాయకులు సాంబ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి: రైతు సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం లక్ష్మణ్.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :రైతు సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్ విమర్శించారు. బిజెపి ఆధ్వర్యంలో సంగారెడ్డి కొత్త బస్టాండ్ సమీపంలో రైతు సత్యాగ్రహ దీక్ష శుక్రవారం నిర్వహించారు ఆయన మాట్లాడుతూ రైతులకు రెండు లక్షల రు-ణమాఫీ వెంటనే చేయాలని కోరారు. ఎన్నికల ముందు డిసెంబర్ 9వ తారీఖున మొట్టమొదటి సంతకం 2 లక్షల రుణమాఫీ చేస్తానని మాట ఇచ్చి మాట తప్పారని ఉద్యమ చేశారు అలాగే ప్రభుత్వ ఉ-ద్యోగాలు ఇస్తానని విద్యార్థులకు ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా ఇప్పటివరకు ఇలాంటి ఉద్యోగాలు ఇవ్వలేదని ఆయన వివరించారు. విద్యార్థులకు ఉద్యోగ బుద్ధి ఇస్తామని అవి కూడా ఇవ్వలేదు అన్నారు. పెన్షన్ పెంపు 4000 చేస్తామని పాత పెన్షన్ కొనసాగిస్తున్నారని లక్ష్మణ్ కోరారు.గోదావరి అంజి రెడ్డి గారు మాట్లాడుతూ పేద రైతులకు అనేక ఇబ్బందులు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని ఆమె వివరించారు. 6 గ్యారంటీలు అని రెండు గారంటీలను చేసి ఆరు అని చెప్తున్నారని రైతులను మోసం చేస్తురని వెంటనే రెండు



లక్షల రుణమాఫీ చేయాలని గోదావరి అంజిరెడ్డి కోరారు. ఈ దీక్షకు వచ్చినటువంటి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి వివిధ మండలాల నుంచి వచ్చినటువంటి అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి జండా బాపట్లలో ఎగరవేయటమే లక్ష్యం నా లక్ష్యం వేగేశన నరేంద్ర వర్మ



బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :రెండు దశాబ్దాల తరువాత టీడీపీ జెండాను ఎగరవేయటమే లక్ష్యంగా టీడీపీ జనసేన,బీజేపీ ఉమ్మడి అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. పట్టణంలోని భావన్నారాయణ స్వామి ఆలయంలో గురువారం సతీసవే-ంతంగా ప్రత్యేక పూజలు చేశారు. అక్కడ నుంచి నేరుగా బాపట్ల మండలం అప్పికట్ల గంగ అన్నపూర్ణ విశాలాక్షి సమేత శ్రీకాశీవిశ్వేశరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ద్కెవాన్ని మొక్కుకున్నారు. అనంతరం సాయంతం పట్టణంలోని 34వ వార్డు దరివాదకొత్తపాలెం గ్రామం నుంచి ఓటు అభ్యర్థిస్తూ ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని యువత వేగేశన ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొని స్వాగతం పలికారు. అదేవిధంగా మహిళలు పెద్దఎత్తున పాల్గొని పూలు చల్లుతూ తమ మద్దత్తు మీకే అంటూ హారతులు పట్టి తిలకం దిద్దారు. వార్డులో ప్రచార రథంపై సాగుతూ రానున్న ఎన్నికల్లో టీడీపీ అభ్యర్ధిగా పోటీచేస్తున్నానని సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్ర ప్రజల జీవన విధానాల్లో ఆర్థిక పురోగతి ఉంటుందని తప్పక చంద్రబాబును గెలిపించుకోవాలని కోరారు.

# వైసీపీకి బిగ్ షాక్



బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :ఎన్నికల వేళ వైసీపీకి షాక్ తగిలింది. మాజీ ఎమ్మెల్యే,ఉమ్మడి ప్రకాశం జిల్లా కీలక నేత అమంచి కృష్ణమోహన్ వైసీపీకి రాజీనామా చేశారు. ఈ నెల 9న తన భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని వెల్లడించారు. ఇటీవల కృష్ణ మోహన్ పర్చూరు వైసీపీ ఇంచార్జ్ పదవికి రాజీనామా చేసి చీరాల టికెట్ ఆశించారు.కానీ వైసిపి టికెట్ దక్కక పోవడంతో ఆయన కాంగ్రెస్ టిక్కెట్ కోసం ప్రయత్నాలు మొదలు పెట్టారు.అది కాకపోతే చీరాల నియోజకవర్గం నుండీ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగే అవకాశం ఉందని సమాచారం.

# ఘనంగా బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు



బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా:డాక్టర్. జగజీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు బీసీ బడుగు బలహీన వర్గాలు సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఉప్పాల మురళి గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాట్లాడుతూ జగజ్జీవన్ రామ్ తాత బీహార్లో సన్నకారు రైతుగా ఉండి అక్కడి పెత్తందారులకు అరాచకాలకు వ్యతిరేకంగా తిరగబడిన వ్యక్తి తండ్రి శోభిరామ్, భూస్వామ్య వ్యవస్థ పై తిరగబడాలని పెత్తందారుల అరాచకాలపై పోరాడాలని వారినుంచి డాక్టర్ బాబు జగజీవన్ రామ్ స్ఫూర్తి తో పెరిగిన వెక్తిగా డాక్టర్ బాబు జగజీవన్ రామ్ ని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల యువజన నాయకుడు నాని మాట్లడుతూ డాక్టర్ బాబు జగజీవన్ రామ్ కి భారతరత్న ఇవ్వడం గౌరవ ప్రదమని ప్రభుత్వాన్ని కోరారు, ఈ కార్యక్రమంలో బడుగు బలహీన వర్గాల నాయకులు పెద్దాయన, గౌని సుధాకర్, ఓసి సంఘ నాయకులు గంటా శంకర్రావు, రిక్షా కార్మిక సంఘం నాయకులు పాస్టర్ దానియేలు, చెంచు బాబు, తుళ్లూరు వెంకటేశ్వర్లు, బడుగు బలహీన వర్గాల నాయకులు, కొత్త బస్టాండ్ సెంటర్ పెద్దలు తదితరులు బాబు జగజీవన్ రామ్ కి ఘన నివాళులర్పించారు జోప-ంర్

# బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి కలెక్టర్ పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు.



బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :ఎస్సీల సంక్షేమం, కార్మికుల అభ్యున్నతి కొరకు అహర్నిశలు కృషి చేసిన మహనీయులు బాబూ జగ్జీవన్ రామ్ అని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి కార్యక్రమం ఎస్సీ సంక్షేమ సాధికారత శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి కలెక్టర్ పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు. జ్యోతి వెలిగించి వేడుకలను ఆయన ప్రారంభించారు. సామాజిక సేవ చేస్తూనే కుల నిర్మూలన ఉద్యమాలు నడిపిన గొప్ప నాయకులుగా బాబూ జగ్జీవన్ రామ్ చరిత్రలో నిలిచిపోయారని జిల్లా కలెక్టర్ తెలిపారు. 1908లో జన్మించిన ఆయన మహాత్మా గాంధీతో కలిసి క్విట్ ఇండియా ఉద్యమంలోనూ పాల్గొనన్నారన్నారు. స్వాతంత్రం కోసం విశేషంగా కృషి చేశారని వివరించారు. తన జీవితకాలం సామాజిక సేవలోనే నిలిచారన్నారు. రాజకీయ రంగంలోనూ ప్రవేశించిన ఆయన వివిధ పదవుల్లో సమర్థంగా పని చేశారన్నారు. ప్రధానంగా కుల నిర్మూలన కోసం ఉద్యమాలు నడిపారన్నారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంస్థ ప్రవేశపెట్టి శాశ్వతంగా ఆహార సమస్యకు పరిష్కారం చూపారన్నారు. కార్మికుల కోసం ప్రత్యేక చట్టాలను రూపొందించి వారి అభ్యున్నతికి కృషి చేశ-ారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి జె.రాజదిబోరా, సి పి ఓ శ్రీనివాసరావు, డిపిఓ రవికుమార్, పౌరసరఫరాల సంస్థ డిఎం చంద్రశేఖర్, పి.ఆర్. ఎస్ఈ శ్రీనివాసరావు, కలెక్టరేట్ సిబ్బంది, ఎస్సీ సంక్షేమ సాధికారత శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి క్షేత్రంలో అత్యంత భక్తిశ్రద్ధలతో దేవతామూర్తుల విగ్రహాల పునః ప్రతిష్ట

(వాస్తవ తెలంగాణ) పెడన బీపెడన పట్టణ శ్రీ వాసవి క్షేత్రము నందు శ్రీ వాసవి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట జరిగి 50 సంవత్సరాలు (స్వర్ణోత్సవం) అయిన సందర్భాన్ని పురస్కరించుకొని పట్టణ ఆర్యవైశ్య



సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాకుంభాభిషేకం, విగ్రహాల పునః ప్రతిష్ట కార్యక్రమం లో భాగంగా గురువారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి విగ్రహా పునః ప్రతిష్టను తమ్మన తాండవ కృష్ణమూర్తి లక్ష్మీతాయారు, తమ్మన లీల వెంకట శివరాంప్రసాద్ పద్మ సాయి తమ్మన లలితా శంకర్ అన్నపూర్ణ దంపతులు శ్రీ మహాగణపతి విగ్రహా పునః ప్రతిష్టను కొల్లిపర రాజానంద్ లక్ష్మి కళ్యాణి, కొల్లిపర చిన వెంకట పాండురంగారావు వనిత దంపతులు శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల విగ్రహాల పునః ప్రతిష్టను కొత్త తులసి నాగ వెంకట మురళీకృష్ణ ప్రసన్న లక్ష్మి దంపతులు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి విగ్రహా పునః ప్రతిష్టను మామిడి వెంకట వరప్రసాదరావు కవిత రాణి దంపతులు శ్రీ మహిషాసుర మర్దని దేవి విగ్రహా పునః ప్రతిష్టను ఆచంట నాగ వీర వెంకట సత్యనారాయణ మూర్తి లక్ష్మీ. తాయారు ఆచంట ఈశ్వర హరి నాగ స్వరం వెంకట రమ, ఆచంట నాగ వీర వెంకట పోతరాజు రాధిక ఆచంట సాంబశివరావు ఉషారాణి దంపతులు శ్రీ హరిహరపుత్ర అయ్యన్ అయ్యప్ప స్వామి వారి విగ్రహా పునః ప్రతిష్టను జల్లూరి వెంకటేశ్వరరావు ధనలక్ష్మి దంపతులు అత్యంత భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ప్రధాన కలిశావాహన, వాస్తు పూజ, వాస్తు హెూమం, కళా హెూవ-



ంములు, యంత్ర స్థాపన, విగ్రహ ప్రతిష్ట, సాయంత్రం కళార్చన, శాంతి కుంభ వహన,బహుర్ మాతృత్ అంతర్ మాతృత్ పూజ, కళా హెూమాలు, శాంతిహెూమాలు, సేలంస హెూమాలను నీరాజన మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలను ద్వి శతాధిక ప్రతిష్టాచార్య స్వర్ణ శ్రీనివాస్ శర్మ, శ్రీ వాసవి క్షేత్రం ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు, 15 మంది ఋత్వికులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా కన్యకా పరమేశ్వరి కోలాట భజన మండలి బంటుమిల్లి వారు నిర్వహించిన భక్తి పాటల కోలాట భజన కార్యక్రమం పలువురు భక్తులను ఎంతగానో ఆకర్షించింది. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరు చిన్న పర్యవేక్షణలో జరుగుతున్న మహా కుంభాభిషేకం మహెూత్సవములు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ వాసవి మాతను దర్శించుకున్న భక్తులకు పట్టణ ఆర్యవైశ్య సంఘం వారు తీర్థప్రసాదములను అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం మండల ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, వాసవి క్లబ్, వాసవి సేవాదళ్, శ్రీ వాసవి మహిళా మండలి తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పోలింగ్ బూత్ కన్వీనర్ల సమావేశం



బాపట్ల జిల్లా, చీరాల టౌన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పోలింగ్ బూత్ కన్వీనర్ల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మద్దులూరు మాలకొండయ్య మాట్లాడుతూ బూత్ కన్వీనర్లు అందరూ కూడా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల యందు అందరినీ కలుపుకొని పార్టీలో ఉన్న నాయకులందరులతో కూడా పని చేయించుకుంటూ మీ పరిధిలో ఉన్న బూతులు అన్ని సంరక్షించు కోవాలి దగ్గరుండి ఓట్లకు తీసుకెళ్లేలా, ఇంకనూ ఓటుకు రాని వారిని కూడా చూసుకొని బాధ్యతతో వ్యవహరించుకొని ప్రతి బూతులో కూడా గతంలో కన్నా ఎక్కువ మెజార్టీ తెలుగుదేశం పార్టీకి వచ్చేటట్లుగా నాయకులతో కూడి కృషి చేయాలని తెలిపారు. మాజీ మంత్రివర్యులు పాలేటి రామారావుగారు మాట్లాడుతూ బూతు కన్వీనర్లు పటిష్టమైన వ్యవస్థతో ఉండి అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల అందు మంచి మెజార్టీని తీసుకువచ్చి మన అభ్యర్థిని అత్యదిక మెజార్టీ అఖండ విజయాన్ని చేకూర్చవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు గుద్దంటి చంద్రమౌళి, గజవల్లి శ్రీనివాసరావు, గంజి పురుషోత్తం, బొగ్గుల పార్థసారథి, కాగిత ఆంటోని, తుపాకుల రఘునాథ్ బాబు, గుమ్మ వెంకటేష్, అందే ఉమామహేశ్వరరావు, మువ్వల వెంకటరమణారావు, గూడూరు శివరాం ప్రసాద్, శ్రీరాం రమేష్, ఆకురాతి సుజాత, యర్ర శివ నాగ మల్లేశ్వరి, కర్పూరపు సుబ్బలక్ష్మి మొదలగు వారు పాల్గొన్నారు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ భారతీయ జనతా పార్టీ నాయకులు, బూత్ కన్వీనర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు, మహిళలు పాల్గొనడం జరిగింది. కీర్తి వారి పాలెం నుండి కీర్తి తిరుపతయ్య నాయకత్వంలో పెద్ద ఎత్తున గ్రామస్తులు తరలివచ్చి సంఘీభావం తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి నివాళులు అర్పించారు. కార్యాలయంలో ఇతర పార్టీల నుండి పలువురు తెలుగుదేశంలో కొండయ్య ఆధ్వర్యంలో పార్టీలో చేరారు.

# శ్రీ వాసవి క్షేత్రంలో అంగరంగ వైభవంగా

## ప్రారంభమైన మహా కుంభాభిషేకం పూజా కార్యక్రమం



(వాస్తవ తెలంగాణ) పెడన :పెడన పట్టణ శ్రీ వాసవి క్షేత్రము నందు శ్రీ వాసవి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట జరిగి 50 సంవత్సరాలు (స్వర్ణోత్సవం) అయిన సందర్భాన్ని పురస్కరించుకొని పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న పర్యవేక్షణలో నిర్వహిస్తున్న మహాకుంభాభిషేకం, విగ్రహాల పునః ప్రతిష్ట కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా ప్రారంభమైనవి. ఈ సందర్భంగా ఉదయం గురుద్యాననం, గణపతి పూజ, పుణ్యాహవాచవం, పంచగవ్యం, దీక్షాబంధనం దీక్ష దారణం, మంగళ స్నానం క్షీరాధివాసం, ధాన్యాధివాసం సాయంత్రం గణపతి పూజ, పుణ్యాహవాచనం, మృత్ సంగ్రహణం, అంకురారోపణం, అగ్ని ప్రతిష్టాపనం, పంచ సయ్యధివాసం, మోపకైవాసం నీరాజన మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలను ద్వి శతాధిక ప్రతిష్టాచార్య స్వర్ణ శ్రీనివాస్ శర్మ, శ్రీ వాసవి క్షేత్రం ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు, 15 మంది ఋత్వికులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో విచ్చేసిన పెడన పట్టణ మరియు పరిసర ప్రాంత భక్తులకు పట్టణ ఆర్యవైశ్య సంఘం వారు తీర్థప్రసాదములను అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవాధ్యక్షులు తమ్మన వెంకట సుబ్బారావు అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న కార్యనిర్వాహక అధ్యక్షులు ఆత్మకూరి సురేష్ కుమార్ ఉపాధ్యక్షులు కొల్లిపర నరసింహారావు చిట్టూరి పశుపతినాథ్ బాబు,జల్లూరి రాంబాబు, చిలకల శ్రీనివాస్ గుప్తా ఆర్గనైజింగ్ కార్యదర్శి కొల్లూరి రాజా ప్రధాన కార్యదర్శి కే టీ మురళీకృష్ణ కార్యదర్శి జవాజి నాగు, సమయ మంత్రి కుమార్ ఉత్సవముల కమిటీ కన్వీనర్ కొల్లూరి రాధాకృష్ణ గుప్తా కోశాధికారి తాడేపల్లి కృష్ణ ప్రసాద్ కార్యవర్గ సభ్యులు మాతా సాయి కొల్లిపర పవన్ కుమార్ కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం వైద్య విద్య కమిటీ చైర్మన్ మామిడి వెంకట్ వరప్రసాదరావు కృష్ణా జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం ఉపాధ్యక్షులు చిలకల బాలాజీ గుప్త శ్రీ వాసవి మహిళా మండలి గౌరవ సలహాదారులు కొల్లూరి మంజులత అధ్యక్షురాలు తమ్మన లక్ష్మీ తాయారు ప్రధాన కార్యదర్శి మామిడి సావిత్రి కార్యనిర్వాహక అధ్యక్షురాలు కొమ్మూరి విజయదుర్గ కార్యవర్గ సభ్యులు కొల్లూరి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి క్షేత్రంలో అత్యంత భక్తిశ్రద్ధలతో మహా కుంభాభిషేకం



(వాస్తవ తెలంగాణ) పెడన :పెడన పట్టణ శ్రీ వాసవి క్షేత్రము నందు శ్రీ వాసవి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట జరిగి 50 సంవత్సరాలు (స్వర్ణోత్సవం) అయిన సందర్భాన్ని పురస్కరించుకొని పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక వాసవి క్షేత్రంలో తొలిసారి నిర్వహించిన మహాకుంభాభిషేకం, విగ్రహాల పునః ప్రతిష్ట కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా శుక్రవారం జరిగిన సామూహిక మహా కుంభాభిషేకం పూజా కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న మంజులత దంపతులు పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి కొల్లూరి రాజా పద్మ దంపతులు దంపతులు పెడన మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు జల్లూరి రామ్మోహన్ రావు పార్వతీదేవి దంపతులు కప్పలదొడ్డి ఆర్యవైశ్య ప్రముఖులు ఆలపాటి ఆనంద విఠల్ ధనలక్ష్మి దంపతులు, మండవల్లి అమ్మనేశ్వరరావు భవానీ దంపతులచే మహా కుంభాభిషేకం పూజా కార్యక్రమాన్ని ద్వి శతాధిక ప్రతిష్టాచార్య స్వర్ణ శ్రీనివాస్ శర్మ, శ్రీ వాసవి క్షేత్రం ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు, 25 మంది ఋత్వికులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈరోజు ఉదయం గణపతి పూజ, పంచగవ్యం, గోపూజ, పూర్ణాహుతి అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి క్షేత్రం, ఉపాలయాలు శిఖరాలపై ఆవు పాలు, బూరెలు. గారెలు, జలాభిషేకం తదితర కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. జై వాసవి, జై జై వాసవి నామస్మరణంతో శ్రీ వాసవి క్షేత్రం ఆలయ ప్రాంగణం మారు మోగింది. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సంఘ అధ్యక్షులు కొల్లూరి చిన్న పర్యవేక్షణలో నిర్వహించిన భారీ అన్న సమారాధన కార్యక్రమంలో వేలాది మంది ఆర్యవైశ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహా కుంభాభిషేకం కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో కన్నుల పండువుగా నిర్వహించిన ద్వి శతాధిక ప్రతిష్టాచార్య స్వర్ణ శ్రీనివాస్ శర్మ, శ్రీ వాసవి క్షేత్రం ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు, 25 మంది ఋత్వికులను పట్టణ ఆర్యవైశ్య సంఘం వారు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న, కార్యనిర్వాహక అధ్యక్షులు ఆత్మకూరు సురేష్ కుమార్, ఉపాధ్యక్షులు కొల్లిపర వెంకట పూర్ణ ప్రదీప్ గుప్త, చిట్టూరి పశుపతినాథ్ బాబు, కొల్లిపర నరసింహారావు చిలకల శ్రీనివాస్ గుప్తా కార్యదర్శిలు జవ్వాజి నాగు, కోడూరు రమేష్, సమయ మంత్రి కుమార్ ఉత్సవాల కమిటీ కన్వీనర్ కొల్లూరి రాధాకృష్ణ గుప్తా కార్యవర్గ సభ్యులు బోయినపల్లి శ్యాంప్రసాద్, మాటూరు వెంకటేశ్వరరావు, కొల్లిపర పవన్ కుమార్, మాతా సాయి ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ సేవా కార్యక్రమాల కమిటీ చైర్మన్ మామిడి వెంకట వరప్రసాదరావు కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సన్నిధి నాగసాయి కృష్ణా జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం ఉపాధ్యక్షుడు చిలకల బాలాజీ గుప్త ఆర్యవైశ్య యువజన సంఘం, వాసవి క్లబ్, వాసవి సేవాదళ్, శ్రీ వాసవి మహిళా మండలి తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# 60 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపాయి



బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :వేటపాలెం మండలం కొత్తరెడ్డిపాలెంలో సుమారు 60 కుటుంబాలు ఈ రోజు చీరాల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ ని కలిసి వారికి మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మీసాల పోలిరెడ్డి,అప్పల సుబ్బరెడ్డి,మీసాల సుబ్బారెడ్డి,దైవల అంకిరెడ్డి,రాజు శ్రీనివాస్ రెడ్డి,అప్పల బ్రహ్మ రెడ్డి, గునిమిని లోకేష్ రెడ్డి,మంచాల రఘురామారెడ్డి,పాపదేసు బ్రహ్మారెడ్డి,నంగు కళ్యాణ్ రెడ్డి, అప్పల విజయ రెడ్డి,వారి తిరుపతిరెడ్డి, మున్నం లోకేష్ రెడ్డి,ఆసోది శివ కృష్ణారెడ్డి,పిట్టు రామిరెడ్డి,మీసాల ఇంద్రసేనారెడ్డి,దైవ కృష్ణారెడ్డి,వారి శ్రీనివాస్ రెడ్డి,ముదుగు ఓంకార్ రెడ్డి, ముదుగు తిరుపతిరెడ్డి,అప్పల హనుమాన్ రెడ్డి మరియు యువకులు పాల్గొన్నారు

### పందిళ్ళపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించిన శ్రీలం వెంకటేశ్వర్లు

బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :జాతీయ చేతివృత్తుల ఐక్య వేదిక పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బాపట్ల జిల్లా చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శీలం వెంకటేశ్వర్లు ఈరోజు పందిళ్ళపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది పందిళ్ళపల్లి గ్రామంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచి గ్యాస్ సిలిండర్ గుర్తుపై ఓటు వేసి జాతీయ చేతువృత్తుల పార్టీని గెలిపించాలని బీసీలకు రాజ్యాధికారం రావాలంటే జెసిపి పార్టీని గెలిపించాలన్నారు బడుగుల బతుకులు బాగుపడాలంటే జెసిపి పార్టీని గెలిపించాలన్నారు సామాజిక న్యాయం జరగాలన్న చీరాల ప్రాంత ప్రజల ఆకాంక్షల నెరవేరాలన్న అవినీతి నాయకుల అరాచక పాలన పోవాలన్న గ్యాస్ సిలిండర్ గుర్తుపై ఓటు వేసి మన శీలం వెంకటేశ్వర్లు ని గెలిపించుకోవాలనీ బీసీ నాయకుడు బాపట్ల నియోజకవర్గ ఇన్చార్జి భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ పోరాటాల యోధుడు మచ్చలేని నాయకుడు పేదల పక్షపాతి మన శీలం వారిని గెలిపించుకోవాలనీ జెసిపి సీనియర్ నాయకుడు భాస్కర్ గౌడ్ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా శీలం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలైనా బడుగులకు రాజ్యాధికారం అందని ద్రాక్ష లాగే మిగిలిపోయిందని ఏడు దశాబ్దాలు అగ్రకులాలు పెత్తందారులు ధనిక వర్గాలు గద్దెనెక్కి రాజ్యమేలుతున్నారని ఇంకా ఎన్నాళ్లు వారి పల్లకీలు మోయాలని ఆవేదన వ్యక్తం చేశారు ఇకనైనా బీసీలు బడుగు బలహీన వర్గాలు డీసీఎస్సీ ఎస్టీ ముస్లిం మైనారిటీ వర్గాలు ఏకం కావలసిన సమయం ఆసన్నమైందని బీసీలకు రాజ్యాధికారం వచ్చే వరకు మన పేద వర్గాలు బాగుపడవని బడుగులకు రాజ్యాధికారం కోసమే జాతీయ చేతివృత్తుల పార్టీనీ స్థాపించామని రాష్ట్రవ్యాప్తంగా 70 నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్నామని రాష్ట్ర ప్రజలందరూ జెసిపి పార్టీని ఆదరించాలని గ్యాస్ సిలిండర్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు ముఖ్యంగా చీరాల నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో నన్ను గెలిపించాలని గడపగడపకు వెళ్లి ప్రజలకు కరపత్రాలు ఇచ్చి గ్యాస్ సిలిండర్ గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించ వలసిందిగా విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో చీరాల నియోజకవర్గ జెసిపి కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు

# మల్కాజిగిరిలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి

వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి :డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నేరేడ్ మేట్ చౌరస్తా లో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమం లో స్థానిక కార్పొరేటర్ శ్రీమతి మీనా ఉపేందర్ రెడ్డి జవహర్ నగర్ ముర్గేష్ , మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్,బి ఆర్ ఎస్ నాయకులు రావుల అంజయ్య, బద్దం పరుశురాం రెడ్డి, జేఏసీ వెంకన్న, మధుసూదన్ రెడ్డి, శివ కుమార్, బాల కృష్ణ, చిందం శ్రీనివాస్, ఫరీద్, శంకర్ , రమేష్, సతీశ్, గణేష్, కృష్ణా, శ్రీనివాస్ బి ఆర్ ఎస్,కార్యకర్తలు



తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి జన్మదిన వేడుకలు



సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 05( వాస్తవ తెలంగాణ న్యూస్ ) : మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి కుమారుడు ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, పోతు భాస్కర్ లు కేక్ కట్ చేసి సర్వోత్తమ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సర్వోత్తమ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ లో ఉన్నత పదవులు పొందాలని అన్నారు. భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు ఇవ్వాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. తండ్రి బాటలో పయనిస్తూ ప్రజలకు సేవ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు బైరు శైలేందర్, ఎలిమినేటి అభినయ్, చింతమల్ల రమేష్, వీరన్న నాయక్, గడ్డం వెంకన్న, చెంచల శ్రీనివాస్, రహీం, రావుల రాంబాబు, కుందమళ్ల శేఖర్, గండూరి రమేష్ , ఆలేటి మాణిక్యం, గాజుల రాంబాయమ్మ, నరేందర్ నాయుడు, సాయినేత తదితరులు పాల్గొన్నారు.

# కుషాయిగూడ డిపోలో బాబు జగ్జీవన్ రావు ఘన నివాళులు

వాస్తవ తెలంగాణ రిపోర్టర్ కాప్రా :డాక్టర్ బాబు జగ్జీవన్ రావు 116 వ జయంతి సందర్భంగా కుషాయిగూడ డిపో అసిస్టెంట్ మేనేజర్ రజిత మాట్లాడుతూ జగ్జీవన్ రావు (ఏప్రిల్ 5, 1908 – జులై 6, 1986) స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త. రాజకీయవేత్త. బీహార్లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చాడు. అతను బాబూజీగా ప్రసిద్ధుడు. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించాడు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో కీలక పాత్ర పోషించాడు. 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యాడు, ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించారని అన్నారు. మహనీయుడు బాబూ జగ్జీవన్ రాం 116 వ జయంతి సందర్భంగా




లోని వారి చిత్రపటానికి కి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో భారీగా ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఉద్యోగులు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసి పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి:నేరేడ్ మేట్ డివిజన్ యాప్రాల్ రిజిస్ట్రేషన్ కాలనీకి చెందిన ఏ వి ఎస్ శర్మ అనారోగ్యంతో బాధపడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసి కి దరఖాస్తు చేసుకోగా మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసి రూ 1,50,000/-, విలువగల మంజూరైన పత్రన్ని లబ్ధిదారుడి కుటుంబ సభ్యులకు మల్కాజ్గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక కార్పొరేటర్ శ్రీమతి మీనా ఉపేందర్ రెడ్డి జవహర్ నగర్ ముర్గేష్ , మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్,బి ఆర్ ఎస్ నాయకులు రావుల అంజయ్య, బద్దం పరుశురాం రెడ్డి, జేఏసీ వెంకన్న, మధుసూదన్ రెడ్డి, శివ కుమార్, బాల కృష్ణ, చిందం శ్రీనివాస్, ఫరీద్, శంకర్ , రమేష్, సతీశ్, గణేష్, కృష్ణా, శ్రీనివాస్ బి ఆర్ ఎస్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఉమ్మడి జిల్లా ప్రణాళిక సంఘము సభ్యులు నగేష్ షేట్కార్

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్:- సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో పెద్ద శంకరంపేట్ మండల నవ తెలంగాణ రిపోర్టర్ విశ్వనాథం కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొన్న ఉమ్మడి జిల్లా ప్రణాళిక సంఘము సభ్యులు నగేష్ షేట్కార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగలిగిద్ద మండల అధ్యక్షుడు మానిక్ రావు, కొండల్ రెడ్డి,నారాయణఖేడ్ నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ నందు,శంకరం పేట్ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భాను గౌడ్, జహంగీర్,నవీన్, ప్రవీణ్, ప్రభు, తదితరులు పాల్గొన్నారు.



# మల్కాజ్గిరిలో రోడ్షోలో పాల్గొన్న ఈటల రాజేందర్ రామచంద్ర రావు



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజ్గిరి :ప్రధాని మోదీ ఒక్కటే చెప్పారు. దేశంలో లోక్సభలో 400 సీట్లు గెలవడం ఖాయం అందులో మల్కాజ్గిరి తప్పకుండా ఉంటుందని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల క్యాండిడేట్స్ గత ఐదేళు గా ఇప్పటి వరకూ ఈ ప్రదేశాలకు రాలేదు. ఈ విషయం మీకందరకూ తెలుసు. ఇక్కడ ఏ అభివృద్ధి కార్యక్రమాలు జరిగినా అవన్నీ కేంద్రప్రభుత్వం చేసినవే. ప్రధాని మోదీ పేదల కష్టాలు స్వయంగా అనుభవించారు. మనదేశం చంద్రున్ని తాకుతోంది, కానీ దేశ మహిళలకు కనీసం టాయిలెట్లు కూడా లేని పరిస్థితి ప్రధానిని కలచి వేసింది. వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టడానికి దేశవ్యాప్తంగా మహిళలకు స్వచ్ఛభారత్ మిషన్ పేరుతో టాయిలెట్లు కట్టించారు. పేదలకు ఎలాంటి అకౌంట్లు లేని స్థితి నుండి ప్రతీ ఒక్కరికీ ఉచితంగా ధన్ జన్ యోజన ద్వారా జీరో బ్యాంకు ఎకౌంట్లు తెరిపించిన ఘనత మోదీదే. నేడు ప్రతీ చిన్న వ్యాపారి వద్దా ఫోన్ పే, గూగుల్ పే వంటివి ఉన్నాయంటే అది మోదీ చలవే. నేడు పెద్ద పెద్ద దేశాలైన అమెరికా వంటి దేశాలు సైతం డిజిటల్ ట్రాన్సాక్షన్స్ అమలు చేయాలంటే పదేళ్లు పట్టింది. కానీ భారత్లో కేవలం మూడేళ్లలో దానిని సాధించారు ప్రధాని మోదీ. అయోధ్య శ్రీరామమందిరం ధ్వంసం తర్వాత తిరిగి నిర్మించబడుతుందని ఎవ్వరూ కలలో కూడా అనుకోలేదు. అలాంటి అసాధ్యమైన పనిని కేవలం మూడేళ్లలో సాధించారు. గతంలో ప్రపంచంలో అమెరికా ప్రెసిడెంట్ మాత్రమే బలమైన నేతగా గుర్తించబడ్డారు. కానీ నేడు ప్రపంచంలో బలమైన నేత ఎవరనే సర్వే చేస్తే భారత్ ప్రధాని నరేంద్రమోదీ పేరే ప్రముఖంగా వినిపిస్తోంది. నేడు మేకిన్ ఇండియా పేరుతో మొబైల్స్ మొదలుకొని, ఆపరేషన్ పరికరాలు, మిస్సైల్స్, రాకెట్లతో సహా భారత్లో రూపొందించబడుతున్నాయి. కరోనా మహమ్మారి సమయంలో ప్రజలు వేల సంఖ్యలో మరణిస్తుంటే, ఇతర దేశాల నేతలు మీడియా ముందు కన్నీళ్లు పెట్టుకున్నారు. కానీ ప్రధాని మోదీ భారత ప్రజల్లో ధైర్యం నింపి, ప్రజలందరికీ ఉచితంగా ఆహారం అందించారు. దేశప్రజలందరికీ ఉచితంగా వ్యాక్సిన్ అందించారు. కరోనా నుండి వేగంగా కోలుకున్న దేశంగా భారత్ అగ్రస్థానంలో నిలిచింది. అందుకే మన పార్లమెంట్ నియోజక వర్గంలో 38 లక్షల మంది ప్రజలు ఆలోచించండి. నాడు కరోనా కాలంలో ధైర్యంగా పేషంట్ల వద్దకు వెళ్లి పరామర్శించిన మంత్రిని నేనే కావచ్చు. మన మల్కాజ్గిరికి కావలసిన సకల సౌకర్యాలు కేంద్రప్రభుత్వం ద్వారా సాధిస్తానని ప్రమాణం చేస్తున్నాను. ఈ ప్రదేశంలో అన్ని సొసైటీల నుండి వచ్చిన ప్రజలందరికీ ఇదే విజ్ఞప్తి చేస్తున్నాను. ఒక దీపం వేల దీపాలను వెలిగించినట్లు, ఒకరు పదిమందికీ ఈ విషయంలో ఉత్తేజం చేస్తే అందరూ బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని ప్రార్థిస్తున్నాను. ఒక దేశం ఒకే చట్టాన్ని తీసుకువచ్చిన వ్యక్తి నరేంద్రమోదీ మాత్రమే. స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేళ్లలో ఇలాంటి ప్రధానిని చూడడం ఇదే ప్రథమం అంటున్నారు దేశప్రజలు. యువత అందరూ మోదీని మళ్లీ ప్రధానిగా కోరుకుంటున్నారు. ఇతర దేశాల నుండి కూడా ప్రధాని మోదీని సాదరంగా ఆహ్వానిస్తున్నారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో కానీ, ఇజ్రాయిల్, పాలస్తీనా యుద్ధంలో కూడా ప్రధాని మోదీ సలహాలను కోరుకుంటున్నారు వారు. మొట్టమొదటి సారి యూఏఈలో హిందూ దేవాలయాన్ని ఏర్పాటు చేసింది ప్రధాని మోదీయే. మీఇళ్లకు బీజేపీ కార్యకర్తలు రాకపోయినా, మీకు పోలింగ్ బూత్ల సమాచారం ఇవ్వకపోయినా.. కానీ నేడు ప్రతీ ఇంట్లో మోదీ అభిమానులున్నారు. వారే బీజేపీకి ప్రచార కర్తలుగా మారారు. ఎవరెన్ని చెప్పినా ఈ పార్లమెంట్ ఎలక్షన్లలో బీజేపీకే ఓటేస్తామని చెప్తున్నారు. మరోసారి ప్రధాని మోదీని ఇష్టంగా గెలిపించుకుంటామని నినాదాలు

# ఖేడ్ బీఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా బాబు జగ్జీవమ్ రామ్ జయంతి వేడుకలు

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్:- సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం పరిధిలో నారాయణఖేడ్ పట్టణంలోని భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో ఖేఢ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ ఆదేశానుసారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పరమేష్, మాజీ అధ్యక్షులు ప్రభాకర్, పట్టణ అధ్యక్షుడు నగేష్ సేట్, అడ్వకేట్ లక్ష్మణ్ రావు,ఎంపీటీసీ రాజు, మండల పార్టీ యువత అధ్యక్షులు సంతోష్ కుమార్,మాజీ సర్పంచులు సంగప్ప, రాజు, సిద్దు, సంతోష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సురేష్, నాయకుడు శ్రీనివాస్ రెడ్డి, దస్తగిరి, ప్రసాద్, లక్ష్మణ్ నాయక్, తదితరులు ఉన్నారు.




# బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో సామాజిక న్యాయాన్ని దెబ్బతీసే మతోన్మాద విధానాలను ఐక్యంగా తిప్పికొట్టాలి



**కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్**

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్: మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో సామాజిక న్యాయాన్ని దెబ్బతీసే మతోన్మాద విధానాలను తిప్పికొట్టాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ అన్నారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మహనీయుల విగ్రహాల వద్ద బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతిని పురస్కరించుకొని ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ దేశంలో మతోన్మాదుల పాలనలో దుర్మార్గమైన దారుణమైన కులవ్యవస్థ పెరిగిపోతోందన్నారు. రాజ్యాంగ హక్కులు కాల రాస్తున్నారని అన్నారు ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్లకు అమ్మేస్తూ రిజర్వేషన్లు లేకుండా చేస్తున్నారన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కార్మిక శాఖ మంత్రిగా కార్మిక సంక్షేమ చట్టాలను తీసుకువస్తే నేటి పాలకులు నాలుగు లేబర్ కోడ్ లు పెట్టి కార్మిక చట్టాలను యాజమాన్యాలకు తాకట్టుపెడుతున్నారన్నారు. ఉద్యోగుల భీమా చట్టం ద్వారా ప్రావిడెంట్ పంఢ్ ను ఏర్పాటుచేసి కార్మికుల జీవితాలకు భరోసా కల్పిస్తే నేటి మనువాద మతోన్మాద పాలకులు ఆ నిధులను కాజేస్తున్నారన్నారు. కులవ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చెయ్యడమే వారికి వారికిచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఆయన స్ఫూర్తితో రాజ్యాంగం,రిజర్వేషన్ల రక్షణ హక్కుల సాధన కోసం పోరాడాలని, సామాజిక న్యాయం దెబ్బతీసే మతోన్మాద విధానాలను ఐక్యంగా తిప్పికొట్టాలని అన్నారు ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి పి అశోక్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరి శివకుమార్ యువ న్యాయవాది సుభాష్ జిల్లా సహాయ కార్యదర్శులు ప్రవీణ్ దాసు జిల్లా కమిటీ సభ్యులు కొత్తపల్లి మహేష్ దత్తు ఎన్ మహేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్నఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్

**డీసీసీ ప్రధాన కార్యదర్శి పి చంద్రశేఖరరెడ్డి**

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్:- సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో శంకరం పేట్ మండలం ముసపేట గ్రామం లో ఏర్పాటు చేసిన మైనారిటీ సోదరులు ఖేఢ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి అభిమాని షాదుల్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి మరియు డీసీసీ ప్రధాన కార్యదర్శి పి చంద్రశేఖరరెడ్డి పాల్గొని మైనారిటీ సోదరులకు శుభాకాంక్షలు తెలుపుతూ రంజాన్ మాసం పవిత్రమైనదని తెలిపారు. ఈ సందర్బంగా కుల మతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు జరుపుకోవడం సంతోషం అని తెలిపిన ఖేఢ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మైనారిటీ సోదరులు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మధుసూదన్. నారగౌడ్. అంజిరెడ్డి సంగమేష్ సెట్ మాజీ సర్పంచ్ లు. రాజేందర్ గౌడ్.



పెర్మాండ్లు గౌడ్. సాయిరెడ్డి మాజీ ఎంపీటీసీ. రాజు నాయక్ ఎంపీటీసీ. వెంకన్న. సంగయ్య మాజీ ఉపసర్పంచ్ . సుభాష్. హరిప్రసాద్ రెడ్డి.సంగయ్య దానంపల్లి . గుండెరావ్ పాటిల్ సర్పంచ్.బి రాజు యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు.ప్రేమ్.అల్లభక్షి

# లింగయత్ సమజ్ అధ్యర్యంలో సన్మాన సభలో లో పాల్గొన్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ



**జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షేట్కార్**

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గంలో మునిపల్లి మండలం పరిధిలో మల్లారెడ్డి పేట్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వీరశైవ లింగాయతుల ఆర్థిక ఎదుగుదల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు వారి సమాజం ఆద్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజానర్సింహా జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షేట్కార్ వారికి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీర శైవ లింగయ్యత్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు

# ఘనంగా బాబు జగ్జీవన్ రావ్ జయంతి



గూడూరు, వాస్తవ తెలంగాణ : తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని ఆర్ అండ్ బి భవన్ సమీపంలో బాబు జగ్జీవన్ రావ్ 116వ జయంతి ఎమ్మార్పీఎస్ నాయకులు మరియు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు వివిధ రాజకీయ పార్టీలు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముందుగా బాబు జగ్జీవన్ రావ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు యలపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ మాదిగల అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తి బాబు జగ్జీవన్ రావ్ అని ఆయన ఆశయాలను ఏపీ ఎంఆర్పిఎస్ ద్వారా ముందుకు తీసుకెళ్తామని చెప్పి అన్నారు. బిఎస్పి నాయకులు నాసిన భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ బాబు జగజ్జీవన్ రావు అప్పట్లో రైల్వే రక్షణ వ్యవసాయ శాఖలలో అనేక మార్పులు తీసుకొచ్చి బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ముఖ్య భూమిక పోషించారని ఈరోజు ఆయన్ని తలుచుకోవడం ఆయన జయంతికి నివాళులర్పించడం ఎంతో సంతోషదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిల్లకూరు వేమయ్య, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లాకు కన్వీనర్ వంగపూరి పెంచలయ్య, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదూరు రత్నం, బిఎస్పి నాయకులు మీజూరు సుబ్రహ్మణ్యం, ఏపీ ఎంఆర్పిఎస్ నాయకులు కందిపాటి పౌల్, వేల్పూరు రవికుమార్, గోవింద శంకరయ్య, ఆదూరు దామోదరం, పోలేపల్లి రమణారావు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాగళం ఎన్నికల శంఖారావం

బాపట్ల జిల్లా, చీరాల టౌన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :గత నాలుగు రోజులుగా ఉదయం పూట అదే విధముగా సాయంత్రం పూట ఈపురుపాలెం గ్రామం నందు వాళ్ళు ఏరియాలను, గాంధీ పార్క్ ఏరియా, కుమ్మరి వీధి , ముస్లిం ఏరియా, పాత సినిమా వీధి డోర్ టు డోర్ క్యాంపెయిన్ చీరాల తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్య



ఇంటింటికి సూపర్ సిక్స్ పథకాలను మరియు బిసి డిక్లరేషన్ ద్వారా అమలయ్యే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో చీరాల నియోజకవర్గ పరిశీలకులు రాష్ట్ర కార్యదర్శి నాతాని ఉమామహేశ్వరరావు , మైనార్టీ నాయకులు యాసీన్ , ఈపురుపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు గుర్రం వెంకటేశ్వర్లు బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి సీనియర్ నాయకులు గుద్ధంటి చంద్రమౌళి మరియు తెలుగుదేశం నాయకులు , జనసేన నాయకులు మరియు బిజెపి నాయకుడు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆధారాలు లేని నగదును స్వాధీనం చేసుకున్న మానూర్ పోలీసులు అధికారులు

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా నారాయ-ణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో బాదల్గాం చౌరస్తా లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరగబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం స్థానిక ఎస్ఐ మూడ్ అంబ్రయ్య ఏఎస్ఐ మరియు సిబ్బంది తో అనుమానాస్పదంగా తరలివెళ్తున్న వాహనాన్ని తనిఖీ చేయగా ఎటువంటి ధ్రువీకరణ పత్రాలు లేని 6 లక్షల నగదును పెట్టుకున్నారు. అనంతరం స్థానిక ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం బాదల్గాం చౌరస్తా వద్ద అనుమానాస్పదంగా జహీరాబాద్ నుండి కరస్ గుత్తి వైపు వేళ్తున్న ఎపీ 09 సిజి 9252 నెంబర్ గల బోలోరో వాహనం తనిఖీలు చేయగా 6 లక్షల నగదు లభించాయి అన్నారు. అనంతరం వాహనాన్ని, డబ్బులు, సీజ్ చేయ్యడం జరిగింది అన్నారు.



## పొంగులేటి ప్రసాద్ రెడ్డికి చావా శివరామకృష్ణ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు

తిరుమలాయపాలెం ఏప్రిల్ 4 న్యూస్ : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి మండలం పిండిప్రోలు వివిధ పర్యటన కు విచ్చేయుచుండగా పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ చావా శివరామకృష్ణ ఆధ్వర్యంలో 40 కార్లతో భారీ ర్యాలీగా ఎదురెల్లి ఘన స్వాగతం పలికారు అనంతరం కొక్కిరేణి రెవిన్యూ పరిధిలో పిండిప్రోలు జాతీయ రహదారి పక్కన ఖమ్మం వరంగల్ జాతీయ రహదారి పక్కన నూతన అంగులతో సాయి మదిన ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభించారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తాటికొండ కిరణ్ కాంగ్రెస్ మండల యువజన నాయకులు దూదిమెట్ల వెంకట్ పోట్ల కిరణ్ పొట్ల ప్రవీణ్ రావూరి యాకూబ్ రావు చామకూరి శ్రీనివాస్ షేక్ సలీం కొలిచలం వెంకటేశ్వర్లు కొమ్ము భాస్కర్ తదితరులు పాల్గొన్నారు



## నూతన వధూవరులకు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఆశీర్వాదాలు



ఖమ్మం/రూరల్/కూసుమంచి:కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి శుక్రవారం ఖమ్మం, కూసుమంచి, ఖమ్మం రూరల్ మండలాల్లో పర్యటించారు. ఖమ్మం ఎస్ఆర్ గార్డెన్లో బానోత్ శివలాల్ నాయక్ కుమార్తె వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఖమ్మం రూరల్ మండలం టి సి వి రెడ్డి ఫంక్షన్ హాల్ లో మెట్ల వెంకటనారాయణ కుమార్తె వివాహానికి వెళ్లి దీవించారు. రెడ్డిపల్లి లో శ్రీనివాసరెడ్డి ఫంక్షన్ హాల్ లో దానవాయి గూడెం కాలనీకి చెందిన గుర్రం శ్రీనివాస్ కుమారుని వివాహ వేడుకకు హాజరయ్యారు. అనంతరం చిన్న తండాలో భానోత్ భాస్కర్ నాయక్ మనవని పుట్టినరోజు వేడుకకు వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. కేక్ తినిపించి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని దీవించారు. జుజుల్ రావుపేటలో పెళ్లి వేడుకకు హాజరై కొత్త జంటను ఆశీర్వదించారు. ఖమ్మం శ్రీనగర్ కాలనీలో అత్తునూరి కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జన్మదిన వేడుకలు

ఖమ్మం వాస్తవ తెలంగాణ: స్వాతంత్ర్య సమరయోధుడు దళిత బాంధవుడు భారతదేశ తొలి ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ జన్మదిన వేడుకలు కమ్మో రూరల్ మండలంలోని నాయుడుపేట దళితవాడలో ఘనంగా జరుపుకోవడం జరిగింది ఈ సందర్భంగా



కెవిపిఎస్ ఖమ్మం రూరల్ మండల సహాయ కార్యదర్శి కష్టాల ఆంతోని అధ్యక్షతన సభ జరిగినది యొక్క కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా కెవిపిఎస్ ఖమ్మం జిల్లా మాజీ ఉపాధ్యక్షులు నందిగామ కృష్ణ పాల్గొని మాట్లాడటం జరిగినది కృష్ణ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు భారతదేశ తొలి ఉప ప్రధాని దళితుల హక్కులకై అవిశ్రాంతం పనిచేసిన వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని ఆయన అన్నారు మన దేశ తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ మంత్రివర్గంలో కార్మిక శాఖ మంత్రిగా ఉండి అప్పటికే దేశంలో ఉన్న అనేకమంది కార్మికులకు కార్మిక చట్టాలను తీసుకువచ్చే విధంగా పనిచేశాడని ఆయన కొనియాడారు ఈరోజు నేటి పాలకులు దళితుల హక్కులు, కార్మికుల హక్కులను రద్దు చేసే ప్రయత్నానికి వ్యతిరేకంగా నేడు దళితులు కార్మికులు కలిసికట్టుగా ఐక్యంగా పోరాడితేనే మనం డాక్టర్ బాబు జగ్జీవన్రామ్ కు ఇచ్చే నిజమైన నివాళులు అనే ఆయన కోరారు ఈ యొక్క కార్యక్రమంలో కెవిపిఎస్ ఖమ్మం రూరల్ మండల నాయకులు నూకల బాలరాజు నందిపాటి లక్ష్మయ్య దళిత మహిళ నాయకురాలు నందిగామ మైసమ్మ కోడి లక్ష్మి బోయిన సామ్రాజ్యం నందిగామ కళ్యాణి మారపొంగు వెంకాయమ్మ నందిగామ ఉష తిప్పర్తి జయమ్మ నందిగామ రష్మిత బోయిన ఋషి తదితరులు

## సేంద్రియ ఎరువుల అమ్మకాన్ని ఉపయోగించుకోనండి

– కమీషనర్ త్రిళేశ్వర్ రావు

వాస్తవ తెలంగాణ – పీర్జాదిగూడ: పీర్జదిగూడ నగరపాలక సంస్థ మేడ్చల్ – మల్కాజ్గిరి జిల్లా పరిధిలోనిపీర్జదిగూడ నగరపాలక సంస్థ పరిధిలోగల నివాస మరియు వాణిజ్య సముదాయాల నుండి సేకరించిన తడి చెత్త నుండి మన నగరపాలక సంస్థ యొక్క డంపింగ్ యార్డులో సేంద్రీయ పద్ధతిలో తయారు చేయబడిన ఎరువు, నగరపాలక సంస్థ కార్యాలయములో మరియు డంపింగ్ యార్డులో కే.జి.రూ.10.00 కి విక్రయించనున్నట్లు కమీషనర్ త్రిళేశ్వర్ రావు ఒక ప్రకటనలో తెలియజేసారు. ఇట్టి అవకాశాన్ని, ప్రకృతి ప్రేమికులు మరియు నగరపాలక సంస్థ ప్రజలందరూ వినియోగించుకోగలరని కోరియున్నారు.



## శ్రీసంధ్య జ్యోతి కిండర్ గార్టెన్ ప్లే స్కూల్ ప్రారంభంలిచేసిన మేయర్ జక్క వెంకట్ రెడ్డి

వాస్తవ తెలంగాణ – పీర్జాదిగూడ: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మొదటి డివిజన్ విశ్వం విహార్ కాలనీ యందు నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీసంధ్య జ్యోతి కిండర్ గార్టెన్ ప్లే స్కూల్ ను మేయర్ జక్క వెంకట్ రెడ్డి ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో శ్యామల సాయిలు, ఏనుగు మనోరంజన్ రెడ్డి, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల,శ్యామల నర్సింహా,ప్రశాంత్, జగన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.




## పీర్జాదిగూడ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ జయంతి వేడుకలు





వాస్తవ తెలంగాణ – పీర్జాదిగూడ : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీకార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ ఉప ప్రధాని "డా%××% బాబు జగ్జీవన్ రామ్" గారి జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి మేయర్ జక్క వెంకట్ రెడ్డి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించి వారి సేవలను కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొడే పోచయ్య, ఏంపల్ల అనంత రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, ఏనుగు మనోరంజన్ రెడ్డి, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల,సావిత్రి,మల్లం వెంకటేష్,నర్సి రెడ్డి,నర్సింహా,ప్రశాంత్, బుల్లెట్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువు వదలను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి మల్లిబాబు



ఖమ్మం వాస్తవ తెలంగాణ : నూతన వధూవరులను ఆశీర్వదించిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, టి పి సి సి కార్యదర్శి రాం రెడ్డి గోపాల రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, టిపిసిసి కార్యదర్శి రాంరెడ్డి గోపాల్ రెడ్డి వివాహ కార్యక్రమాల్లో పాల్గొని నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం 9వ మైలురాయి తండ గ్రామానికి చెందిన భూక్య శ్రీను – లాలి (లేట్ )ల కుమారుడైన నాగరాజు–వెన్నెల, మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం పాత పోచారం గ్రామానికి చెందిన మచ్చ ఉపేందర్– ఉమా ల కుమారుడు దిలీప్,సంధ్య ల మరియు, కామేపల్లి మండలం కొత్ర తండ గ్రామానికి చెందిన అజ్మీర్ రామ్ సింగ్ – నాగమణి ల కుమారుడు సాయికుమార్ రమ్య ల వివాహ శుభకార్యాలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, యుగంధర్ పత్తే మహమ్మద్, నల్లమోతు లక్ష్మయ్య, దమ్మాలపాటి సత్యం, బావ్ సింగ్, రవి, కిలారి కృష్ణయ్య గుజ్జర్లపూడి రాంబాబు,కొత్ర ద్వాలి,రాములు, రాందాస్,రాజు, వడ్లపూడి దుర్గ,ధనియాకుల రామారావు,నాగేశ్వరావు, పాండ్య తదితరులు పాల్గొన్నారు

## బాబు జగ్జీవన్ రామ్ కు ఘన నివాళి



కూసుమంచి వాస్తవ తెలంగాణ: బాబూ జగ్జీవన్ రామ్ కు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఘన నివాళి భారత తొలి ఉప ప్రధాని, ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని పుర-స్కరించుకుని పాలేరు లోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఆనాడు బడుగు, బలహీన వర్గాల కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో అర్హులందరికీ ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమ ఫలాలు అందబోతున్నాయని అన్నారు. పార్టీ శ్రేణులతో సమావేశం: కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమావేశమై ముచ్చటించారు. అందరి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం వారితోనే కలిసి భోజనం చేశా-రు. పొంగులేటి యువసేన కబడ్డీ పోటీల బ్రోచర్ ఆవిష్కరణ జీళ్ళ చెరువులో శ్రీరామనవమిని పురస్కరించుకుని ఈ నెల 14, 15, 16 వ తేదీలలో నిర్వహించనున్న పొంగులేటి యువసేన కమిటీ కబడ్డీ పోటీల బ్రోచర్ ను కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. పాలేరులోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఈ మేరకు నిర్వాహకులతో మాట్లాడారు. విజయవంతంగా పోటీలు నిర్వహించాలని సూచించారు.

## జిల్లాలో పలు శుభకార్యములకు హాజరైనతుంబూర్ దయాకర్ రెడ్డి



ఖమ్మం వాస్తవ తెలంగాణ:జిల్లాలో తుంబూరు దయాకర్ రెడ్డి పర్యటన తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి జిల్లాలో శుక్రవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఎర్రుపాలెం, మధిర, బోనకల్, ఖమ్మం నగరం, ఖమ్మం రూరల్ మండలాల్లో జరిగిన పలు వివాహాది శుభకార్యక్రమాలకు హాజరయ్యారు. నూతన దంపతులకు ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా అందజేశారు. నిండు నూరేళ్ళ చల్లగా ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో ఆయా నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అరుణ్ జ్యోతి యూత్ సంఘం ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి :మల్కాజిగిరి నియోజకవర్గం వినాయక నగర్ డివిజన్ అరుణ్ జ్యోతి యూత్ సంఘం ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్ 116వ జయంతి కార్యక్రమాని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ బాల నరసింహ, సెక్రెటరీ సాయి, రాంచందర్, పోచయ్య, సాయి కృష్ణ లు పాల్గొని వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మిఠాయి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో పొందుపరిచిన సమానత్వం, అంటరానితనం నిషేధం, జమీందారీ వ్యవస్థ రద్దు వంటి మౌలిక విషయాలను స్వాతంత్ర్యానికి ముందే ప్రజలకు పరిచయం చేసిన సమతావాది బాబూ జగ్జీవన్ రామ్. సామాజిక, రాజకీయ ఉద్యమాలను ఏక కాలంలో నడిపిన యోధుడు. దళితుల అభ్యున్నతికై పని చేస్తూ వారిని సామాజికంగా బలవంతుల్ని కావించే సాంస్కృతిక ఉద్యమాలూ నిర్వహించారు. విద్యార్థి దశ నుంచే కలకత్తాలో గురు రవిదాస్ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తూ సాంస్కృతిక పునరుజ్జీవనానికి పాటు పడ్డారు. మరోవైపు గాంధీ వంటి మహనీయుల ప్రోద్బలంతో స్వాతంత్ర్యోద్యమంలో కీలకపాత్ర పోషిస్తూ. తన జాతి జనులు సైతం ఉద్యమంలో పాల్గొనేట్టు ప్రేరేపించారు. దేశ చరిత్రలో 'బాపూజీ'గా



ప్రజలు పిలుచుకున్న నాయకులు ఇద్దరే. అందులో ఒకరు మహాత్మాగాంధీ కాగా, మరొకరు బాబూ జగ్జీవన్‌రామ్. ఆయన సామాజిక న్యాయ సాధకుడిగా యోధునిలా పనిచేశారు. తన 28వ ఏటనే బిహార్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌కి ఎంపికై అణగారిన వర్గాల సమాఖ్య తరపున వారి గొంతును వినిపించారు. ఈ క్రమంలోనే 1935లో 'హామండ్ కమిషన్' ముందు హాజరై మొదటిసారిగా అంటరాని వర్గాలకు ఓటుహక్కు కావాలని డిమాండ్ చేశారని వారు గుర్తు చేశా-రు.

## కాంగ్రెస్ ప్రభుత్వం పై ఎంపీ బీబీ పాటిల్ ధ్వజం...!



- కాంగ్రెస్ రైతు వ్యతిరేక ప్రభుత్వం
- కర్షకులను మోసం చేసిన కాంగ్రెస్
- కాంగ్రెస్ పాలనలో రైతుల ఆత్మహత్యలు,కష్టాలే
- అమలు చేయని ఆరు గ్యారంటీలు
- కాంగ్రెస్ పాలనలో ఆగమైన తెలంగాణ
- రైతన్నల వెంటే బిజెపి
- ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి

జహీరాబాద్ వాస్తవ తెలంగాణ ప్రతినిధి (ఏప్రిల్ 6) సంగారెడ్డి జిల్లా శుక్రవారం నిర్వహించిన కాంగ్రెస్ ఎన్నో హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిందని, ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు బీబీ పాటిల్ ధ-్వజమెత్తారు. బిజెపి కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట రైతు సత్యాగ్రహ దీక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు బీబీ పాటిల్ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి తో కలిసిపాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంపీ బీబీ పాటిల్ మాట్లాడుతూ.. ఎన్నో హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చివిఫలంఅయ్యిందని విమర్శించారు. వచ్చేది మా ప్రభుత్వమే, గతంలో ఉన్న ఋణమే కాకుండ, మళ్ళీ రెండు లక్షల ఋణం తీసుకోండి అధికారం లోకి రాగానే మాఫీ చేస్తాం అని కాంగ్రెస్ మభ్యపెట్టిందని మండిపడ్డారు. అదేవిధంగా రైతు కూలీలకు, కౌలు రైతులకు చేయూతనిస్తా మని భరోసా ఇచ్చి ఇప్పుడు మాట తప్పారని, వరి పంటకి రూ.25000 పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ తో పాటు దేశంలో బిజెపి రైతన్నల వెంటే ఉందని, బిజెపి ప్రభుత్వం రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల ను ఆదుకోవాలని ఎంపీ డిమాండ్ చేశారు. రైతుల పక్షాన బిజెపి పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా అధ్యక్షులు,మాజీశా-సనసభ్యులు అరుణతార, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణాల లక్ష్మారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎండాల లక్ష్మినారాయణ,కామారెడ్డి జిల్లా అన్ని మండలాల పదాధికారులు అన్ని మోర్చాలా పదాధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గున్నారు

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028